A

PROJECT REPORT ON

# WISE MEN IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY

NANDIPAMU KIRAN BABU

(Register No: KBIIMD19411)

TO

KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

2018 - 2020

# CERTIFICATE

This is to certify that dissertation entitled "WISE MEN IN THE BIBLE embodies the original work done by NANDIPAMU KIRAN BABU (Regd.No: KBIIMD19411) under the Guidance of Dr.Nelapati Samuel (Karunya Gospel Ministries, Gudivada) in the partial fulfillment of the requirement for the award of the MASTER OF DIVINITY in ministry, Karunya Bible stitute Internation Affiliated with IICM, USA/INDIA, Gudivada during the academic year 2018-2020.

Signature of the Student:

Name: NANDIPAMU KIRAN BABU

Regd.No. KBIIMD19411

Signature of the Guide :

Name : Rev. Dr. Nelapati Samuel

Designation: Founder and President

Karunya Gospel Ministries

Gudivada.

ACKNOWLEDGEMENTS

At the outset, I would like to give thanks to God for His Great help and enabling Grace in this project work and also extend my thanks to Karunya Bible institute international. Especially I give thanks to the Director and family who graciously allowed me to study the Master Divinity course in their college. Their encouragement and prayers brought lots of contribution toward the completion of the Degree of Master in Divinity. without their help this project work would be undone. In the long run, I would like to thank my Godly parents for their fervent prayer and financial help toward this project. I greatly acknowledge this work as a great help and guide in my Christian life. I have a great desire and aspiration to know more about the teaching of God's word and to experience in my daily Christian life.

Amen!

NANDIPAMU KIRAN BABU

# DECLARATION

I here by declare that this dissertation entitled "WISE MEN IN THE BIBLE embodies the original work done by me in partial fulfillment of the requirement for the award of the degree of Master of Divinity in Ministry under the esteemed guidance of Dr. Nelapati Samuel. (Karunya Gospel Ministries, Gudivada) I also declare that this project is the result of my own effort and it has not been submitted to another university or any other institution for the award of any Degree or Diploma.

Place:

Date:

# INDEX

## (విషయ సూచిక)

(1). బైబిల్ నందున్న జ్ఞానులు (రిఫరెన్స్ లతో ).

(2). వీరి జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

(3). వీరి గురించి మంచి మరియు చెడు విషయములు.

(4). వీరి జీవితాల నుండి నేను గ్రహించిన విషయములు.

(5). నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి జీవితం.

(6). నేను పోల్చుకోగలిగిన వారి జీవితం.

(7). వీరి జీవిత కాలంలో వీరిని ప్రభావితం చేసిన విషయములు.

(8). వీరి జీవితాల నుండి నేను ఇతరులకు బోధించే విషయములు.

(9). ఈ బైబిల్ స్టడీ నాకు ఉపయోగ పడిన విధానము.

(10). అవగాహన ముగింపు.

దేవునియందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానమని దేవుని వాక్యం చెపుతుంది. మరి దేవుని యందు భయము మరియు భక్తి కలిగి ఉంటే జ్ఞానం ఎలా అవుతుందో తెలుసా మీకు? ఆదాము మొదలుకొని ఈనాటి వరకు మానవుడు ఎంతో అభివృద్ధి చెందినాడు. నాగరికత బాగా అభివృద్ధి చెందినది. రాతియుగం నుండి ఈనాటి అంతరిక్ష యుగం వరకు మానవుడు అనేక క్రొత్త క్రొత్త విషయాలను పరిశోధించి వివిధ రకాలుగా అభివృద్ధి చేందినాడు. ఇలా అభివృద్ధి చెందడానికి మానవునికున్న ఒకటే ఒక మార్గం 'ప్రయోగం' (Experiment: Trial and Error). ప్రయోగం చేస్తాడు కాని ప్రయోగ ఫలితం ఏమిటో తెలియదు. కాని ఏదో ఒక ఫలితాన్నిస్తుంది. ఈవిధంగా మానవుడు క్రమక్రమంగా కాలక్రమంలో అభివృద్ధి సాధించాడు.

ఈరోజున మన ప్రయాణాలన్ని ఇంతకుముందెన్నడు లేని విధంగా చాలా చాలా వేగవంతమైనవి. అలాగే విద్య, వైద్యం మరియు వార్తలు కూడా చాలా వేగవంతమైనవి. మానవుడు అనేకరకాల టెక్నాలజీలలో అభివృద్ధిని సాధించాడు. కాని భయంకరమైన విషయం ఏమిటంటే పాపాలు చేయడంలో కూడా అభివృద్ధి బాగానే సాధించాడు. అందుకే రోజుకో క్రొత్త రోగం వస్తుంది. మానవుడు టెక్నాలజీలో ఇంత అభివృద్ధి చెందినా గాని ఇంకా అంతు తెలియని ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి.

ఈ యొక్క భౌతిక జ్ఞానం వలన మనం అభివృద్ధి అయితే సాధించాము గాని మానవ హృదయంలో ఉన్న అవినీతిని, పాపాన్ని, దుష్టత్వాన్ని తీసివేయడంలో మనం ఇంకా అభివృద్ధి సాధించలేదు.

మానవుడు నాగరికతను అలవర్చుకుని బాగానే అభివృద్ధి చెందాడు కాని మనిషి మాత్రం మారలేదు. అంటే అన్ని అభివృద్ధి చెందాయి కాని మానిషి మాత్రం అభివృద్ధి చెందలేదు. ప్రపంచం ఎంత అభివృద్ధి చెందినా కాని మనిషి మాత్రమే ఎందుకు మారడం లేదంటే అతనేవరో అతనికి తెలియదు. మనిషికి అన్నిరకాల జ్ఞానం ఉంది కాని అసలు నేనెవరిని ఇక్కడ భూమి మీద ఎందుకున్నాను అని ప్రశ్నించుకొనే జ్ఞానం రావడం లేదు. మనచుట్టు ఉన్న పరిసరాలను గమనిస్తే మనిషి ఒక ప్రత్యేకమైన మరియు ఉన్నతమైన జీవి అని తెలుస్తుంది. అయితే ఇతను ఈ భూమి మీద ఎందుకు పెట్టబడ్డాడో, ఎక్కడనుండి వచ్చాడో, ఎక్కడికి వెళుతున్నాడో అనే జ్ఞానం సంపాదించడం చాలా అవసరం. కేవలం మానవులను సృజించిన సృష్టికర్త మాత్రమే ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలడు. అప్పుడు మానవజీవితాల్లో వివాహం, కుటుంబం, సహజీవనం మొదలైనవి ఎందుకు ఏర్పాటుచేయబడ్డాయో అర్థం అవుతుంది. గమనించండి. దేవుని యందు భయము భక్తి కలిగిన వారికి మాత్రమే ఈ జ్ఞానం ఇయ్యబడుతుంది. కనుక దేవునియందు భయభక్తలు కలిగియుండుటయే జ్ఞానమునకు మూలము.

నిన్నువలే నీ పొరుగువానిని ప్రేమించుము. మానవ చరిత్రలో ప్రభువైన యేసుక్రీస్తు తరువాత రాజైన సొలోమాను ఒక గొప్ప జ్ఞాని. దేవుడు సొలోమానును తనకేం కావాలో కోరుకోమన్నప్పుడు అతను డబ్బునికాని, బంగారమును కాని, రాజ్యాధికారమునుకాని కోరుకోకుండా, జ్ఞానం ఉంటే ఇవన్ని సంపాదించుకోవచ్చు అని ఎరిగినవాడై జ్ఞానం అనే వరాన్ని అడిగినాడు. అందుకే చరిత్రలో ఒక జ్ఞానిగా మిగిలిపోయాడు.

సృష్టికర్తయైన యేసుక్రీస్తు మానవునిగా జన్మించి మనలో ఒకనిగా జీవించినాడు. ఆయన మనవులకు వారి బలహీనతలను తెలియజేసి, వారు ఆనందంగా జీవించడానికి జ్ఞానయుక్తమైన ఎన్నో బోధలు చేసినాడు. ఆయన బోధించిన వాటిలో కొన్ని మాటలు

నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుము.

మనుష్యుడు రొట్టెవలన మాత్రమే కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును.

హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

నీ కంటిలో నున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలో నున్న నలుసును చూచుట ఏల?

పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి. మీ ముత్యములను పందులయెదుట వేయకుడి.

మంచి చెట్టు చెడ్డ ఫలములను ఫలింపనేరదు. పనికిమాలిన చెట్టు మంచి ఫలముల ఫలింపనేరదు.

ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోకరాజ్యములో ప్రవేశింపడు కాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును.

ఎవడును పాతబట్టకు క్రొత్త బట్ట మాసిక వేయడు.

రోగులకేగాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు కదా?

ప్రయాసపడి భారము మోయుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును.

తనకు తానే విరోధముగా వేరు పడిన ఏ పట్టణమైనను ఏ ఇల్లైనను నిలువదు.

హృదయము నిండి యుండు దానిని బట్టి నోరు మాట్లాడును కదా? మీరు మార్పునొంది చిన్న బిడ్డలవంటివారైతే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యేసుక్రీస్తు మానవులను అత్యధికంగా ప్రేమించి వారికొరకు తన ప్రాణమును పెట్టెను. ప్రేమించడం అంటే ఏమిటో ఆయన ప్రేమించి చూపించాడు. ఆయన మానవులను ప్రేమించిన ప్రకారం మానవులందరు ఒకరినొకరు ప్రేమించుకోమన్నాడు. మానవులు ఒంటరిగా జీవించడం మంచిది కాదని ఎల్లప్పుడు ఐక్యంగా సహవాసముతో జీవించాలని బోధించినాడు. మానవులు టెక్నాలజీలలో అభివృద్ధిని సాధించారు కాని మనిషి నిజంగా అభివృద్ధి సాధించాలంటే యేసుక్రీస్తు చెప్పినట్లు మారుమనస్సు పొంది ఐక్యంగా సహవాసము చేస్తు ఒకరిపట్ల ఒకరు ప్రేమ కలిగియుండాలి. కాబట్టి దేవునియందు భయభక్తులు కలిగియుండుటయే మనిషి జ్ఞానానికి మూలం.

దేవునియందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానము. అంటే ఏమిటి? దేవుడు సర్వశక్తిమంతుడని నీవు గుర్తించాలి. ఈ సర్వ సృష్టిని అందులోని జీవరాశిని శూన్యమునుండి నిర్మించినాడు.

మహా శక్తి కలిగిన దేవుని ఎడల మానవులందరు భయము కలిగియుండవలెను. తప్పు చేసిన వారినందరిని ఆయనే శిక్షించును. దేవునికి మరియు దేవుని నిజమైన దాసులకు అందరు భయపడవలెను. పాపముచేయు ప్రతివాడు ఆయన శిక్షనుండి తప్పించుకోలేడు. దేవుడు వేయు అంతిమ శిక్ష నరకము.

అంత సర్వశక్తిమంతుడైన దేవుడు నిత్యము కోపించువాడు కాదు. ఆయన ఈ లోకమును ఎంతోగానో ప్రేమిస్తున్నాడు. ఆయన మానవులందరి ఎడల మహా ప్రేమను కలిగియున్నాడు. మానవుల పాప పరిహారం కొరకు ఆయన తన కుమారుడునే బలి ఇచ్చినాడు.

ఆయన ఆజ్ఞలను అందరు పాటించి ఆయనకు లోబడవలెను. కనుక ఎవరైతే దేవునికి లోబడతారో వారు దేవుని ఎడల భక్తి కలిగిన వారౌతారు. అలాంటివారి యొక్క జీవితము నిజముగా ఆనందమయమౌతుంది. చివరకు నిత్యజీవము పొందుకొంటారు. కనుక ఎవరైతే దేవుడు వాగ్దానము చేసిన నిత్యజీవమును పొందుకొంటారో వారు మాత్రమే నిజముగా జ్ఞానము కలిగినవారు.

కనుక దేవునియందు భయము మరియు భక్తి కలిగియుండుటయే జ్ఞానము.

## 1. బైబిల్ నందున్న జ్ఞానులు - రిఫరెన్స్ లతో.

*1. యోసేపు (ఆది 41:39)*

*2. బెసలేలు (నిర్గమ 31:15)*

*3. దావీదు (2సమూయేలు 12:20)*

*4. సొలొమోను (1రాజులు 3:28)*

*5. దానియేలు (దానియేలు 1:17)*

*6. హనన్యా (దానియేలు 1:17)*

*7. మిషాయేలు (దానియేలు 1:17)*

*8. అజర్యా (దానియేలు 1:17)*

*9. యేసుక్రీస్తు (లూకా 2:52)*

*10. స్తెఫను, 11. ఫిలిప్, 12. ప్రోకోరు, 13. నికనోరు, 14. తిమోను,*

*15. పర్మెనాను, 16. నికోలాసు (అపో. కా 6:10).*

*17. పౌలు (2తిమోతి 3:15),*

*18. హనన్యా (నెహెమ్యా 3:8).*

## 2. జ్ఞానులు జీవిత వివరణ - దేవుని ఉద్దేశ్యం.

***జ్ఞానియైన సొలొమోను రాజు జీవిత వివరణ.***

*సొలొమోను జ్ఞానంగల రాజు*

*యెహోవా సొలొమోనుకు ఎంతో జ్ఞానాన్ని ఇచ్చాడు; ఆయన పాలనలో ఇశ్రాయేలీయులు ఏ కొదువ లేకుండా ప్రశాంతంగా జీవించారు. రాజుతో సహా ప్రజలందరూ యెహోవా అధికారానికి లోబడుతూ ఆయన ఆజ్ఞలను పాటిస్తే ఎలా ఉంటుంది? సొలొమోను 40 ఏళ్ల పరిపాలనే దానికి ఒక చక్కని ఉదాహరణ. దావీదు చనిపోయే ముందు తన కుమారుడైన సొలొమోనును రాజుగా నియమించాడు. దేవుడు ఒక రాత్రి సొలొమోనుతో కలలో మాట్లాడి ఏదైనా కోరుకోమని చెప్పాడు. ప్రజలకు న్యాయం తీర్చడానికి కావాల్సిన బుద్ధివివేకాలను ఇవ్వమని సొలొమోను కోరాడు. దానికి యెహోవా ఎంతో సంతోషించి ఆయన అడిగింది ఇచ్చాడు. తనకు లోబడివుంటే సంపదలను, పేరుప్రతిష్ఠలను, దీర్ఘాయుష్షును ఇస్తానని కూడా యెహోవా వాగ్దానం చేశాడు. సొలొమోనుకు న్యాయంగా తీర్పుతీరుస్తాడనే పేరు వచ్చింది. ఒకసారి, ఇద్దరు స్త్రీలు ఒక చంటిబిడ్డతో ఆయన దగ్గరకు వచ్చి, ఆ బిడ్డ నాదంటే నాదని వాదించారు. అందుకు ఆయన, ఆ బిడ్డను రెండుగా కోసి ఆ ఇద్దరికి చెరో భాగమివ్వమని ఆజ్ఞాపించాడు. దానికి ఒక స్త్రీ ఒప్పుకుంది కానీ, ఆ బిడ్డ అసలు తల్లి మాత్రం బిడ్డను చంపకుండా ఆ స్త్రీకే ఇచ్చేయమని ప్రాధేయపడింది. ప్రేమగల ఈ స్త్రీయే అసలు తల్లి అని సొలొమోను గ్రహించి బిడ్డను ఆమెకు అప్పగించాడు.*

*ఈ తీర్పు గురించి ఇశ్రాయేలు దేశమంతా తెలిసింది. సొలొమోనుకు దేవుడు ఎంతో జ్ఞానాన్నిచ్చాడని ప్రజలు గుర్తించారు.*

*సొలొమోను తన పరిపాలనలో ఎన్నో గొప్ప పనులు చేశాడు. వాటిలో యెహోవా ఆలయం కట్టించడం ఒకటి. ఇశ్రాయేలీయులందరూ యెరూషలేముకు వచ్చి యెహోవాను ఆరాధించడానికే ఆయన వైభవోపేతమైన ఆలయాన్ని కట్టించాడు. ఆలయ ప్రతిష్ఠాపన సమయంలో సొలొమోను ఇలా ప్రార్థించాడు: "ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు; నేను కట్టించిన యీ మందిరము ఏలాగు పట్టును?"—1 రాజులు 8:27.*

*సొలొమోను పేరుప్రతిష్ఠల గురించి వేరే దేశాలకు చివరకు అరేబియాలోని షేబ దేశం వరకు తెలిసింది. షేబ దేశపు రాణి సొలొమోను వైభవాన్ని, సంపదలను చూడడానికి, ఆయన జ్ఞానాన్ని పరీక్షించడానికి వెళ్లింది. ఆయన జ్ఞానాన్ని, ఇశ్రాయేలు సుసంపన్న స్థితిని చూసి ఎంతో ముగ్ధురాలై అంతటి జ్ఞానంగల వ్యక్తిని రాజును చేసినందుకు యెహోవా దేవుణ్ణి స్తుతించింది. యెహోవా ఆశీస్సులతో శాంతిసంపదలతో వర్ధిల్లిన సొలొమోను పాలన ఇశ్రాయేలు చరిత్రలోనే ప్రత్యేకమైనదిగా నిలిచిపోయింది. కానీ, సొలొమోను కొంతకాలం తర్వాత అవివేకంగా ప్రవర్తించాడు. దేవుని ఆజ్ఞను పెడచెవిన పెట్టి అన్య దేవతలను ఆరాధించే వందలకొద్దీ స్త్రీలను పెళ్ళి చేసుకున్నాడు. వాళ్లు మెల్లమెల్లగా ఆయనను మార్చేసి యెహోవాను కాకుండా విగ్రహాలను ఆరాధించేలా చేశారు. అలా చేసినందుకు ఆయన రాజ్యాన్ని విభాగించి వేరే రాజుకు ఇస్తానని యెహోవా ఆయనకు చెప్పాడు.*

ఆయన తండ్రియైన దావీదుతో చేసిన వాగ్దానాన్నిబట్టి కొంతభాగం మాత్రం ఆయన కుటుంబానికి మిగిలివుంటుందని దేవుడు చెప్పాడు. సొలొమోను యెహోవా దేవుని మాట వినడం మానేసినా, యెహోవా మాత్రం తాను దావీదుతో చేసిన రాజ్య నిబంధనకు కట్టుబడివున్నాడు. —1 రాజులు 1 నుండి 11 అధ్యాయాలు; 2 దినవృత్తాంతములు 1 నుండి 9 అధ్యాయాలు; ద్వితీయోపదేశకాండము 17:17.

బైబిల్ లో 'ప్రసంగి' అనే గ్రంథం ఉంది. మహా జ్ఞానిగా లోకమంతా పొగిడే సొలొమోను చక్రవర్తి రాసిన పుస్తకమిది. 'సూర్యుడి కింద కొత్తదనేదే లేద'న్నది ఆ మహా జ్ఞాని ప్రతిపాదించిన సిద్ధాంతం. ఆ గ్రంథాన్ని లోతుగా చదివితే కాని సొలొమోను అలా ఎందుకంటున్నాడో అర్థం కాదు. దేవునితో అనుబంధమంటూ లేని విశ్వాసికి జ్ఞానం, విద్య, ఘనత, డబ్బు, మానవ ప్రయాస, సుఖభోగాసక్తి... ఇవన్నీ ఎన్ని ఉన్నా అవన్నీ వ్యర్థమేనని ఆయన అంటాడు. వాణిజ్యాసక్తి, పదార్థవాదం విపరీతంగా ప్రబలుతున్న సమాజంలో మానవుడు దేవుడు లేకుండా, దైవిక విలువలకు దూరంగా ఎంత ప్రయాసపడ్డా, సంపాదించినా అదంతా తుదకు నిరాశకూ, అసంతృప్తికీ దారి తీస్తుందని ప్రసంగి విశ్లేషించాడు.

"దేవుడు ఒకరికి ధనధాన్య సమృద్ధిని ఇచ్చి, దాంట్లో అతని భాగాన్ని అనుభవించేందుకూ, అన్నపానాలు పుచ్చుకోవడానికీ, తన కష్టార్జితంతో సంతోషాన్ని అనుభవించేందుకూ వీలు కల్పిస్తే మాత్రం అదే గొప్ప ఆశీర్వాదం" అని ఆయన పేర్కొన్నాడు (ప్రసంగి 6:19).

జీవితంలో సంతోషం, శాంతి, సంతృప్తి ఇచ్చేది లోకం కాదు, దేవుడేనన్నది ఆయన ప్రతిపాదించిన ఆత్మీయ సూత్రం. 'ఎంత ఉన్నా దేవుని సెలవు లేకుండా మానవుడు భోజనం చేసి సంతోషించగలడా?' అని ఆయన ప్రశ్నిస్తాడు (2:25). నిజమే మరి! అన్నం కన్నా, మందులు, మాత్రలే ఎక్కువ మోతాదులో మింగితే తప్ప బతకలేని ఆధునిక పరిస్థితుల్లో, మానవుడు చెమటోడ్చి దేన్నైనా తన భోజనపు బల్ల మీదికి తెచ్చుకోగలడు కాని దాన్నంతా ఆరగించి ఆనందించగలడా? మనం ఏది తినాలి, ఏది తిన కూడదు అనేది నిర్దేశించేది మన హృదయమూ, నాలుకా కాదు... డాక్టర్ల ప్రిస్క్రిప్షన్లే కదా? ఈ పరిస్థితినే బైబిల్ లోని 'ప్రసంగి' గ్రంథం అద్భుతంగా విశ్లేషిస్తుంది.

దేవునికి దూరంగా, సమాజంలోని తోటి వారితో సంబంధం లేకుండా, స్వార్థపరత్వంతో సాగించే జీవితం మానవాళికి చివరికి ఎంత దుర్భరమవుతుందో ప్రసంగి స్పష్టం చేస్తాడు. సంతోషించడం, వినోదాన్ని పొందడమే ధ్యేయంగా సాగే భోగాసక్తితో కూడిన జీవితం దైవాభీష్టం మేరకు సాగేది కాదనీ, మానవుని ప్రతి చర్యా ఒక రోజున దేవుని తీర్పులోనికి రాక తపఃదనీ ఆయన అంటాడు. ఆ గ్రహింపు ఉన్నవాడే నిజమైన విశ్వాసి! సంపాదించినది ఎంత ఉన్నా 'సమాజంలో తన పాత్ర, ఇతరుల పట్ల తన బాధ్యత ఏమిటి?' అనేది ముందు గ్రహించాలి. తాను చేసే ప్రతి పనికి దేవునికి వివరణ ఇచ్చే ఒక రోజు ఉన్నదని కూడా తెలుసుకోవాలి. అలాంటి గ్రహింపు ఉన్న జీవితం ఆశీర్వాదాలకూ, ఆనందానికీ, శాంతికీ నిలయం అవుతుంది.

## 3. జ్ఞానుల జీవితముల నుండి గ్రహించిన విషయములు.

**దానియేలు జీవితము నుండి గ్రహించిన విషయములు.**

*ఈ దానియేలు అతిశ్రేష్ఠమైన బుద్ధిగలవాడై ప్రధానులలోను అధిపతులలోను ప్రఖ్యాతి నొందియుండెను గనుక రాజ్యమంతటిమీద అతని నియమింపవలెనని రాజుద్దేశించెను. —దానియేలు 6:3*

*శ్రేష్ఠమైన ఆత్మను కలిగియున్న వ్యక్తిగా దానియేలును గురించి బైబిల్ లో వివరించబడి యున్నది. అతడు ఎటువంటి పరిస్థితిలోనైనా అతని జీవితముతో దేవునిని మహిమపరచాడు.*

*దానియేలు దేవునిని ప్రేమించాడు మరియు ఆయనను సేవించుటలో ఏమాత్రమూ వెనుకాడలేదు. ఫలితముగా, దేవుడు రాజు యొక్క దయను అనుగ్రహించాడు తద్వారా ఆ దేశములోని ఇతర నాయకులందరి కంటే ఉన్నత స్థానమును పొందుకున్నాడు. కానీ దేవుని యెడల అతడు కలిగియున్నా సమర్పణ పరీక్షించబడినది. రాజు దానియేలు యెడల దయ చూపుట నాయకులకు ఇష్టం లేదు. కాబట్టి 30 రోజుల వరకు రాజునూ తప్ప ఏ దేవునిని ఎవరూ పూజింపకూడదని ప్రార్థన చేయకూడదనే నిషేదాజ్ఞ మీద రాజు వద్ద సంతకం తీసుకున్నారు. ఎవరైనా రాజాజ్ఞను తిరస్కరించిన యెడల వారు సింహముల గుహలోనికి త్రోయబడుదురని చెప్పబడింది.*

దానియేలు రాజాజ్ఞకు భయపడలేదు – కానీ అతడు దేవుని సన్నిధిలో చేసిన సమర్పణ యెడల బాధ్యతను కలిగి యున్నాడు. మీకు ఈ కథ తెలిసియున్నట్లైతే, దేవుడు అతనిని కాపాడాడని మరియు ముగింపులో దేవుడు మహిమ పరచబడ్డాడని చూస్తున్నాము.

మీరు అదే శ్రేష్ఠత కలిగిన ఆత్మతో జీవించాలని ప్రోత్సహిస్తున్నాను. మీ జీవితములోని ప్రతి పరిస్థితిలో మీరు దేవుని కొరకు జీవించుటకు నిర్ణయించుకోండి. మీరు దీనిని చేయుచుండగా, మీరు మీ నిజమైన ప్రణాళికను నెరవేర్చగలరు మరియు దానియేలు వలె మీరు చేసే ప్రతి పనిలో దేవునిని మహిమ పరచగలరు.....అభిషిక్తుడగు అధిపతి వచ్చు వరకు ఏడు వారములు పట్టునని స్పష్టముగా గ్రహించుము. అరువది రెండు వారములు తొందరగల సమయములందు పట్టణపు రాచవీధులును కందకములును మరల కట్టబడును."—దానియేలు 9:25.

మెస్సీయ వచ్చే కాలాన్ని నిర్ధారించుకోవడానికి మొదట మనం ఆ మెస్సీయ వచ్చే కాలానికి నడిపే సమయం ఎప్పుడు ఆరంభమైందో తెలుసుకోవాలి. ఆ ప్రవచనం ప్రకారం అది "యెరూషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ" జారీ అయిన సమయంతో ఆరంభమవుతుంది. ఈ "ఆజ్ఞ" ఎప్పుడు జారీ అయింది? బైబిలు రచయిత నెహెమ్యా ప్రకారం, "అర్తహషస్త రాజు ఏలుబడికాలమున ఇరువదియవ సంవత్సరములో" యెరూషలేము చుట్టూ గోడలు మరల కట్టించవచ్చుననే ఆ ఆజ్ఞ జారీ అయింది. (నెహెమ్యా 2:1, 5-8).

సా.శ.పూ. 474వ సంవత్సరంలో అర్తహషస్త పరిపాలన మొదటి సంవత్సరం పూర్తయిందని చరిత్రకారులు చెబుతున్నారు. కాబట్టి సా.శ.పూ. 455 ఆయన పరిపాలనలోని ఇరవయ్యవ సంవత్సరం. మనకిప్పుడు దానియేలు వ్రాసిన మెస్సీయ ప్రవచనపు ఆరంభ సంవత్సరం సా.శ.పూ. 455 అని తెలిసింది.

"అభిషిక్తుడగు అధిపతి" రావడానికి ఎంతకాలం పడుతుందో దానియేలు సూచిస్తున్నాడు. అది 'ఏడు వారములు, అరువది రెండు వారములు' అంటే 69 వారములు అని ఆ ప్రవచనం చెబుతోంది. ఆ కాల నిడివి ఎంత? అవి ఏడు రోజులుగల వారాలను సూచించడం లేదు గానీ, ఏడు వారాల సంవత్సరాలని సూచిస్తుందని అనేక బైబిలు అనువాదాలు వివరిస్తున్నాయి. అంటే ఒక్కో వారం ఏడు సంవత్సరాలను సూచిస్తుంది. వారాల సంవత్సరాలు లేదా ఏడు సంవత్సరాల భాగాలు ప్రాచీనకాల యూదులకు సుపరిచితమే. ఉదాహరణకు, వాళ్లు ప్రతీ ఏడవ సంవత్సరంలో సబ్బాతు సంవత్సరాన్ని జరుపుకునేవారు. (నిర్గమకాండము 23:10, 11) కాబట్టి ఆ ప్రవచనార్థక 69 వారాలు, అంటే ఒక్కొక్క భాగం ఏడు సంవత్సరాల నిడివిగల 69 భాగాలు లేదా 483 సంవత్సరాలు.

ఇప్పుడు మనం చేయవలసిందల్లా ఆ సంవత్సరాల కాలాన్ని లెక్కించడమే. మనం సా.శ.పూ. 455 నుండి ఆ 483 సంవత్సరాలు లెక్కిస్తే మనం సా.శ. 29వ సంవత్సరానికి చేరుకుంటాము. ఆ సంవత్సరమే యేసు బాప్తిస్మం తీసుకొని మెస్సీయ అయ్యాడు. (లూకా 3:1, 2, 21, 22).

## 4. జ్ఞానుల జీవితముల నుండి ఇతరులకు బోధించే విషయములు.

### *(A). అపొస్తలుడైన పౌలు జీవితము నుండి ఇతరులకు బోధించే విషయములు.*

*క్రీస్తు తర్వాత స్థానాన్ని పౌలు గారికి ఇవ్వొచ్చు ఎందుకంటే ఇతడు పరిశుద్ధాత్మ ద్వారా పలికిన ఒక గొప్ప మాట I కొరింథీయులకు 11 : 1 - "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి"*

*పౌలు:- కిలికియాలోని తార్సు పట్టణంలో జన్మించాడు క్రీ.శ 30 సం.ప్రభువైన యేసు మరణం - ఆరోహణం - ఆదరణ కర్తయైన పరిశుద్ధాత్మ భూలోకానికి పంపబడడం భూటకమని భావించాడు యవ్వనడైన పౌలు తాను ఒక నిష్టగల పరిశుద్ధుడు గాను, ఇస్రాయేలీయుడుగాను ధర్మశాస్త్రం(ఓల్డ testament) ప్రకారం అనింద్యుడిగాను జీవించి గమలియేలు పాదాల దగ్గర వేదాంత విద్యను అభ్యసించి క్రైస్తవ్యాన్ని రూపుమాపడం కోసం క్రైస్తవులను హింసిస్తున్నట్లుగా విశ్వసిన్చాడు "నేను కిలికియలోని తార్సులో పుట్టిన యూదుడను.*

*అయితే ఈ పట్టణములో గమలీయేలు పాదములయొద్ద పెరిగి, మన పితరుల ధర్మశాస్త్రసంబంధమగు నిష్ఠయందు శిక్షితుడనై, మీరందరు నేడు ఉన్న ప్రకారము దేవుని గూర్చి ఆసక్తుడనై యుండి ఈ మార్గములోనున్న పురుషులను స్త్రీలను బంధించి చెరసాలలో వేయించుచు మరణమువరకు హింసించితిని(అపో.కా 23:2-4)*

స్తేఫేను ను రాళ్ళతో కొట్టి చంపించాడు(అపో.కా 7:60) ఈ తలంపుతోనే దమస్కుకు వెళ్తూ మార్గంలో ప్రభువైన యేసు దర్శనాన్ని చూసి క్రీ.శ 32 న రక్షణ పొందాడు అరేబియాలో మూడేండ్లు గడిపి ప్రభువు హృదయాన్ని తెలుసుకున్నాడు సౌలు పౌలుగా మారాడు తర్వాత తార్సుకెల్లి చాలా కాలం సిరియా ,కిలికియా దేశాల్లో క్రీస్తు సువార్తను ప్రకటించాడు

క్రీ.శ 46 లో అంతియోకయు సంఘంలో క్రీస్తు సువార్తకు అప్పగించబడ్డాడు క్రీ.శ 46 - 49 మొదటి సువార్త యాత్ర 50-53 లో రెండవ సువార్త యాత్ర మరియు 54-57 లో మూడవ సువార్త యాత్ర చేశాడు. ఆ తర్వాత యేరుషలేములో బంధించబడి రెండేళ్లు కైసరయలోని కావలిలో గడిపారు క్రీ.శ 60 లో రోమునకు ప్రయాణం రోములో రెండేళ్ళు మొదటి చెర 61-62 కొద్ది కాలం విడిచిపెట్టబడినారు 63-64 అనేక ప్రాంతాలు తిరిగి సువార్త ప్రకటించాడు పిమ్మట రెండవ మారు (65-66)లో రోము చెరలో ఉన్నడు ఆపై 67 లో నీరో చక్రవర్తి ద్వారా శిరచ్ఛేదనచేయబడి హతసాక్షి అయ్యాడు పౌలు గారు బైబిల్ నందు 14 పత్రికలు రాసి సిలువవేయబడిన క్రీస్తును గూర్చిన మహా జ్ఞానాన్ని తేలియజేసాడు

"అయితే మేము సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము"(1కోరింథీ 1:23)

ఫిలిప్పీయులకు 1 : 21 - నామట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము.

*(B). స్తెఫను జీవితం నుండి ఇతరులకు బోధించు విషయాలు.*

*స్తెఫను మాట్లాడినప్పుడు అతడు తన మాటలయందు అగపరచిన జ్ఞానమును మరియు అతనిని ప్రేరేపించిన ఆత్మను యూదా మతనాయకులు ఎదిరించలేకపోయిరి(అపొ.కా. 6:10). అది మనం మాట్లాడినప్పుడు కూడా మన అనుభవం కూడా అవ్వవచ్చును. "మీ పితరులు ప్రవక్తలలో ఎవనిని హింసించకయుండిరి?" అని అతడు వారినడిగియున్నాడు(అపొ.కా. 7:52). పాతనిబంధనలోని ప్రతి ప్రవక్త హింసించబడియున్నాడు. బోధకుడు వేరు మరియు ప్రవక్త వేరు. ఒక బోధకుడు అనేకులచేత అంగీకరించబడవచ్చునుగాని ఒక ప్రవక్త మామూలుగా తిరస్కరించబడి మరియు అంగీకరించబడడు. ఒక ప్రవక్త వివాదాస్పదముగా ఉంటాడుగాని బోధకులు వివాదాస్పదముగా ఉండరు. ప్రవక్తలు ఎల్లప్పుడు హింసించబడతారుగాని బోధకులు మరియు సువార్తికులు హింసించబడకపోవచ్చును. వారు ఒప్పించబడునట్లుగా స్తెఫను బోధించాడు. దానిని బట్టి వారు కోపించి, అతనిని చంపారు. క్రైస్తవసంఘములో అతడు మొదటి హతసాక్షి(అపొ.కా. 7:54,55). అపొ.కా. 7:55-60లో నిజమైన ఆత్మీయప్రవక్త యొక్క గుర్తులు చూస్తాము.*

*1. పరలోక విషయముల(క్రీస్తు)మీదనే అతని మనస్సు ఉన్నది.*

*2. ప్రతి పరిస్థితిలోను అతడు దేవుని మహిమను చూస్తున్నాడు.*

*3. మనుష్యులు తనను వ్యతిరేకించినప్పటికీ అతడు కలత చెందడు.*

4. దేవుని కుడిపార్శ్వమున ఉన్న ప్రభువైనయేసునే అతడు విశ్వసిస్తూ, ఆయననే చూస్తున్నాడు.

5. మృత్యుంజయుడైన క్రీస్తును గూర్చి ధైర్యముగా సాక్ష్యము చెప్పాడు.

6. అతడు హింసించబడి మరియు చంపబడ్డాడు.

7. అతడు తనను హింసించే వారిని క్షమించి మరియు వారికొరకు ప్రార్థించాడు.

అనేక కారణములను బట్టి స్తెఫను చంపబడుటకు దేవుడు అనుమతించాడు. అందులో ఒకటి తార్సువాడైన సౌలు రక్షణపొందుట. అతడు చంపబడుచున్నప్పుడు అతని వైఖరిని సౌలు చూచియుండకపోతే, పౌలు రక్షణపొందేవాడోలేదో నాకు తెలియదు.

తనను సిలువవేయు వారికొరకు ప్రభువైనయేసు ప్రార్థించుటను రోమా శతాధిపతి చూచి ప్రభువైనయేసు దేవునికుమారుడని ఒప్పించబడ్డాడు.

స్తెఫను ప్రార్థించిన విధానాన్ని పౌలు చూచి వినినప్పుడు, అతని మనస్సాక్షి చేత గద్దించబడ్డాడు, "ఇది తప్పుడుమతము(మార్గము) కాకపోవచ్చును. నాదే తప్పయి ఉండవచ్చును" అని ఆలోచించుట మొదలుపెట్టాడు. తరువాత దమస్కు మార్గమున ప్రభువు, "మునికోలలకు ఎదురు తిరుగుట కష్టమని" చెప్పారు(అపో.కా. 26:14) మరియు అతడు ఒప్పించబడ్డాడు.

*నీకు కీడుచేసిన వారి విషయంలో నీవు స్పందించే విధానం చూసిన వారు రక్షణపొందే అవకాశం ఉన్నది. తమను హింసించు వారియెడల క్రైస్తవులు చూపించే ప్రేమ వైఖరిని బట్టి గత 2020 సంవత్సరములలో రక్షణపొందిన అనేక వేలమందిలో పౌలు మొదటివాడు.*

*కాని మనము కూడా ఆవిధంగా స్పందించాలంటే, మనం ఎల్లప్పుడు పరిశుద్ధాత్మతో నింపబడియుండాలి. స్తెఫను మోకాళ్ళూని, 'యెహోవా, ఈ పాపము చేసినందుకు వీళ్ళను శిక్షించవద్దు' అని దేవునికి ప్రార్థించాడు. వాళ్ళలో కొంతమంది మతనాయకుల ప్రేరణ కారణంగా బుద్ధిహీనంగా ప్రవర్తిస్తున్నారని ఆయనకు తెలుసు. ఆ తరువాత స్తెఫను చనిపోయాడు. యేసు పరలోకానికి వెళ్లిన పది రోజుల తర్వాత, పెంతెకొస్తు రోజున శిష్యుల మీద పవిత్రశక్తి కుమ్మరించబడింది. యేసు పరలోకానికి వెళ్లాడని అది రుజువుచేసింది. ఆయన పరలోకానికి వెళ్లాడు అనడానికి ఇంకో రుజువు కూడా ఉంది. ఆ రుజువును శిష్యుడైన స్తెఫను చూశాడు. నమ్మకంగా సాక్ష్యమిస్తున్నందుకు అతన్ని రాళ్లతో కొట్టారు, ఆ సమయంలో స్తెఫను ఇలా అన్నాడు: "ఇదిగో! ఆకాశం తెరవబడి ఉండడం, మానవ కుమారుడు దేవుని కుడిపక్కన నిలబడి ఉండడం నేను చూస్తున్నాను."—అపొస్తలుల కార్యాలు 7:56. మీకు ఎవరైనా కీడు చేసినప్పుడు, మీరు తిరిగి వాళ్ళకు హాని చేయడానికి ప్రయత్నిస్తారా, లేక వాళ్ళకు కీడు చేయమని దేవుణ్ణి అడుగుతారా? స్తెఫను గాని, యేసు గాని అలా చేయలేదు. తమపట్ల నిర్దయగా ప్రవర్తించిన వారితో కూడా వారు దయగా ప్రవర్తించారు. మనం వాళ్ళ మాదిరిని అనుకరించడానికి ప్రయత్నిద్దాము.*

## 5. జ్ఞానుల జీవితములనుండి మంచి, చెడు విషయాలు.

*నిజానికి బైబిల్లో ప్రస్తావించబడిన కొంతమంది ఉదాహరణల నుండి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో నేర్చుకోవచ్చు. ఒకసారి దావీదు గురించి ఆలోచించండి, ఆయన మొదట్లో వినయంగల గొర్రెలకాపరి, ఆ తర్వాత శక్తివంతమైన రాజయ్యాడు. ఆయన మంచి మాదిరిగా ఉన్నాడు, సత్యాన్ని ప్రేమించి యెహోవా మీద నమ్మకం ఉంచాడు. అయినా ఆయన గంభీరమైన తప్పులు చేశాడు, బత్షెబతో వ్యభిచారం చేశాడు, ఊరియాను చంపించాడు, అంతేకాక దేవుడు ఆజ్ఞాపించకపోయినా జనసంఖ్యను లెక్కించాడు. అయితే ఇప్పుడు మనం ఆయన కుమారుడైన సొలొమోను గురించి చూద్దాం, ఆయన ఒక రాజు, బైబిలు రచయిత. మొదట, ఆయన ఏ రెండు విషయాల్లో ఆదర్శంగా ఉన్నాడో చూద్దాం.*

*"సొలొమోను జ్ఞానము". సొలొమోను మనకు మంచి మాదిరిగా ఉన్నాడని మనం ఎందుకు చెప్పవచ్చు? గొప్ప సొలొమోను అయిన యేసుక్రీస్తు సొలొమోను రాజు గురించి మంచిగా మాట్లాడి, ఆయనను మనకు ఒక మంచి మాదిరిగా చూపించాడు. సందేహిస్తున్న కొంతమంది యూదులతో యేసు ఇలా చెప్పాడు, "విమర్శ సమయమున దక్షిణదేశపురాణి యీ తరము వారితో నిలువబడి వారిమీద నేరస్థాపన చేయును; ఆమె సొలొమోను జ్ఞానము వినుటకు భూమ్యంతములనుండి వచ్చెను; ఇదిగో సొలొమోనుకంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు." (మత్త. 12:42) నిజంగానే, అప్పట్లో సొలొమోను తనకున్న జ్ఞానానికి పేరుగాంచాడు, జ్ఞానం సంపాదించుకోమని మనల్ని ప్రోత్సహించాడు.*

సొలొమోనుకు జ్ఞానం ఎలా లభించింది? కానీ మనం ఎలా సంపాదించుకోవచ్చు? సొలొమోను పరిపాలన ప్రారంభంలో, దేవుడు ఆయనకు ఒక కలలో కనిపించి తనకు ఏమి కావాలో కోరుకోమని అడిగాడు. సొలొమోను తనకు అంతగా అనుభవం లేదని గ్రహించి, తనకు జ్ఞానాన్ని ఇవ్వమని అడిగాడు. (1 రాజులు 3:5-9 చదవండి.) సొలొమోను ధనసంపదల కోసం, పేరుప్రతిష్ఠల కోసం అడగకుండా జ్ఞానం కోసం అడిగినందుకు దేవుడు ఎంతో సంతోషించి ఆయనకు "బుద్ధి వివేకములు గల హృదయము" ఇచ్చాడు, దానితోపాటు ధనసంపదలు కూడా ఇచ్చాడు. (1 రాజు. 3:10-14) యేసు ప్రస్తావించినట్లుగా, సొలొమోను ఎంత జ్ఞానవంతుడంటే షేబదేశపు రాణి ఆయన గురించి విన్నప్పుడు ఆయనను కలిసి ఆయన జ్ఞానవచనాలను వినడానికి ఆమె ఎంతో దూరం నుండి ప్రయాణించి వచ్చింది.—1 రాజు. 10:1, 4-9. సొలొమోను పొందినట్లు మనం జ్ఞానాన్ని అద్భుతరీతిగా పొందాలని ఆశించం. సొలొమోను, "యెహోవాయే జ్ఞానమిచ్చువాడు" అని చెప్పిన తర్వాత ఆ దైవిక లక్షణాన్ని పొందాలంటే మనం కృషి చేయాలని చెబుతూ 'జ్ఞానమునకు చెవియొగ్గి హృదయపూర్వకముగా వివేచన నభ్యసించాలి' అని ఆయన రాశాడు. ఆ విషయం గురించి చెబుతూ 'మనవి చేయండి,' 'మొరపెట్టండి,' 'వెదకండి,' వంటి పదబంధాలను ఆయన ఉపయోగించాడు. (సామె. 2:1-6) దీన్నిబట్టి, మనం జ్ఞానాన్ని సంపాదించుకోవడం సాధ్యమే అని తెలుస్తోంది. జ్ఞానం విషయంలో సొలొమోను మంచి మాదిరి నుండి ప్రయోజనం పొందుతున్నామని మనం ఎలా చూపించవచ్చు?

*‘దేవుడిచ్చిన జ్ఞానాన్ని సొలొమోను విలువైనదిగా ఎంచినట్లే నేనూ ఎంచుతున్నానా?’ అని పరిశీలించుకోవడం మంచిది. ఆర్థిక సమస్యల వల్ల చాలామంది తమ ఉద్యోగాలకు, డబ్బు సంపాదనకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు, లేదా పెద్ద చదువులు చదవాలని చూస్తున్నారు. ఈ విషయంలో మీరు, మీ కుటుంబ సభ్యులు ఏమి చేస్తున్నారు? మీరు తీసుకునే నిర్ణయాలు, దేవుడిచ్చే జ్ఞానాన్ని మీరు విలువైనదిగా ఎంచుతున్నారనీ దాన్ని సంపాదించుకోవడానికి శ్రమిస్తున్నారనీ చూపిస్తున్నాయా? మీరు మరింత జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి డబ్బు, చదువు విషయంలో మీ ఆలోచనావిధానాన్ని మార్చుకోవడం అవసరమా? జ్ఞానాన్ని సంపాదించుకుని, దాని ప్రకారం నడుచుకుంటే మీరు ఎల్లప్పుడూ ప్రయోజనం పొందవచ్చు. ‘అప్పుడు నీతి న్యాయములను, యథార్థతను, ప్రతి సన్మార్గమును మీరు తెలుసుకుంటారు’ అని సొలొమోను రాశాడు.—సామె. 2:9.*

*సత్యారాధనకు ప్రాధాన్యతనివ్వడం వల్ల సమాధానం నెలకొంది*

*దేవునికి ఒక గొప్ప ఆలయం ఎలా నిర్మించబడింది? మోషే కాలం నుండి ఇశ్రాయేలీయులు ఉపయోగిస్తూ వచ్చిన గుడారం స్థానంలో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించడానికి సొలొమోను తన పరిపాలన ఆరంభంలో చర్యలు తీసుకున్నాడు. (1 రాజు. 6:1) సాధారణంగా దాన్ని ‘సొలొమోను ఆలయం’ అంటారు కానీ దాన్ని నిర్మించాలన్న ఆలోచన ఆయనది కాదు. లేదా గొప్ప నిర్మాణకుడిగానో ధనవంతుడైన దాతగానో పేరు సంపాదించుకోవడానికి ఆయన దాన్ని నిర్మించలేదు.*

నిజానికి ఆలయ నిర్మాణం గురించి మొదట ప్రతిపాదించింది దావీదు, ఆ తర్వాత ఆలయం నిర్మించడానికి అవసరమైన నమూనాల గురించి, దానిలో ఉండవలసిన వస్తువుల గురించి దేవుడు దావీదుకు వివరాలిచ్చాడు. ఆ పనికి అవసరమైన ధనాన్ని కూడా దావీదే సమకూర్చాడు. *(2 సమూ. 7:2, 12, 13; 1 దిన. 22:14-16)* అయితే ఆ నిర్మాణ పనిని చేపట్టింది మాత్రం సొలొమోను, ఆ పని ఏడున్నర సంవత్సరాల పాటు సాగింది.—*1 రాజు. 6:37, 38; 7:51*.. (ఎ) మంచి పనులు చేయడంలో సొలొమోను ఎలా మనకు మాదిరిగా ఉన్నాడు? (బి) సొలొమోను సత్యారాధనకు ప్రాధాన్యతనివ్వడం వల్ల ఏమి జరిగింది? అలా సొలొమోను మంచి పనులు చేయడంలో, ప్రాముఖ్యమైన విషయాలకు ప్రాధాన్యతను ఇవ్వడంలో మనకు మంచి మాదిరి ఉంచాడు. ఆలయ నిర్మాణం ముగిసి, నిబంధన మందసం దానిలో ఉంచిన తర్వాత సొలొమోను అందరి ఎదుట ప్రార్థన చేశాడు.

ఆయన యెహోవాకు చేసిన ప్రార్థనలో కొంత భాగం ఇలా ఉంది, "నీ దాసుడనైన నేను చేయు ప్రార్థనను దయతో అంగీకరించునట్లు—నా నామము అక్కడ ఉండునని యే స్థలమునుగూర్చి నీవు సెలవిచ్చితివో ఆ స్థలమైన యీ మందిరముతట్టు నీ నేత్రములు రేయింబగలు తెరవబడి యుండునుగాక." *(1 రాజు. 8:6, 29)* ఇశ్రాయేలీయులు, పరదేశులు దేవుని నామం పెట్టబడిన ఈ ఆలయం వైపు చూసి ప్రార్థించవచ్చు.—*1 రాజు. 8:30, 41-43, 60*.

సొలొమోను సత్యారాధనకు ప్రాధాన్యతనివ్వడం వల్ల ఏమి జరిగింది? ప్రజలు ఆలయ ప్రతిష్ఠాపన వేడుకలు జరుపుకున్న తర్వాత, "యెహోవా తన దాసుడైన దావీదునకును ఇశ్రాయేలీయులగు తన జనులకును చేసిన మేలంతటిని బట్టి సంతోషించుచు ఆనంద హృదయులై తమ తమ గుడారములకు వెళ్లిపోయిరి." (1 రాజు. 8:65, 66) సొలొమోను పరిపాలించిన 40 సంవత్సరాలు శాంతి, సమృద్ధి విలసిల్లాయి. (1 రాజులు 4:20, 21, 25 చదవండి.) దాని గురించి, గొప్ప సొలొమోను అయిన యేసుక్రీస్తు పరిపాలనలో మనం పొందే ఆశీర్వాదాల గురించి 72వ కీర్తన తెలియజేస్తుంది.—కీర్త. 72:6-8, 16.

సొలొమోను జీవితం మనకు ఒక హెచ్చరిక! సొలొమోను చేసిన ఏ తప్పు మనకు వెంటనే గుర్తొస్తుంది? అయితే సొలొమోను జీవితం మనకు ఒక హెచ్చరికలా కూడా పనిచేస్తుందని ఎందుకు చెప్పవచ్చు? ఈ ప్రశ్న చూడగానే మీకు అన్యులైన ఆయన భార్యల గురించి, ఉపపత్నుల గురించి గుర్తొస్తుండవచ్చు. 'సొలొమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును ఇతర దేవతలతట్టు త్రిప్పగా అతని హృదయము దేవుడైన యెహోవాయెడల యథార్థము కాకపోయెను' అని బైబిలు చెబుతోంది. (1 రాజు. 11:1-6) ఆయన మూర్ఖంగా ప్రవర్తించినట్లు మీరు ప్రవర్తించకూడదని గట్టిగా నిర్ణయించుకుని ఉంటారు. అయితే సొలొమోను తన జీవితంలో చేసిన మరికొన్ని పనులు కూడా మనకు హెచ్చరికగా ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు మనం పరిశీలిద్దాం. సొలొమోను తాను చేసుకున్న మొదటి పెళ్లి విషయంలో తప్పు చేశాడని మనం ఎందుకు చెప్పవచ్చు?

సొలొమోను 40 సంవత్సరాలపాటు పరిపాలించాడు. (2 దిన. 9:30) అయితే, 1 రాజులు 14:21 నుండి మనమేమి తెలుసుకోవచ్చు? (చదవండి.) ఆ వచనం ప్రకారం, సొలొమోను చనిపోయిన తర్వాత, 41 ఏళ్లున్న ఆయన కుమారుడు రెహబాము రాజయ్యాడు, ఆయన తల్లి "అమ్మోనీయురాలు, ఆమె పేరు నయమా." దీన్నిబట్టి సొలొమోను, రాజు అవ్వకముందే విగ్రహాలను ఆరాధించే శత్రు దేశానికి చెందిన స్త్రీని వివాహం చేసుకున్నాడని తెలుస్తోంది. (న్యాయా. 10:6; 2 సమూ. 10:6) ఆమె కూడా విగ్రహారాధన చేసేదా? ఆమె ఒకప్పుడు వాటిని ఆరాధించినా ఆ తర్వాత రాహాబు, రూతు చేసినట్లు వాటిని ఆరాధించడం మానేసి సత్యారాధకురాలు అయ్యుండవచ్చు. (రూతు 1:16; 4:13-17; మత్త. 1:5, 6) అయినా, అమ్మోనీయులైన సొలొమోను అత్తమామలు, బంధువులు యెహోవాను ఆరాధించి ఉండకపోవచ్చు. సొలొమోను తన పరిపాలన ఆరంభంలోనే ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు, ఆ నిర్ణయం తీసుకునే ముందు ఆయన ఏమి అనుకుని ఉంటాడు? సొలొమోను రాజయ్యాక ఆయన పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. ఆయన 'ఐగుప్తురాజైన ఫరో కుమార్తెను పెండ్లి చేసికొని ఆమెను దావీదు పురముకు రప్పించాడు.' (1 రాజు. 3:1) ఐగుప్తీయురాలైన ఈమె రూతులా సత్యారాధన చేసిందా? ఆమె అలా మారినట్లు చెప్పడానికి ఏ రుజువూ లేదు. కానీ కొంతకాలానికి ఆమె కోసం (బహుశా ఐగుప్తీయులైన ఆమె దాసీల కోసం కూడా) దావీదు పట్టణం వెలుపల సొలొమోను ఒక ఇల్లు కట్టించాడు. ఎందుకు? అబద్ధ ఆరాధకులు నిబంధన మందసం దగ్గర్లో నివసించడం సరికాదని లేఖనాలు చెబుతున్నాయి కాబట్టి ఆయన అలా చేశాడు.—2 దిన. 8:11.

ఐగుప్తీయురాలైన రాజకుమార్తెను పెళ్లి చేసుకోవడం వల్ల రాజకీయపరమైన ప్రయోజనాలు ఉంటాయని సొలొమోను అనుకుని ఉంటాడు, అలాగని ఆయన తాను చేసినదాన్ని సమర్థించుకునే అవకాశముందా? అన్యులైన కనానీయులను పెళ్లి చేసుకోకూడదని దేవుడు ఎంతోకాలం క్రితమే చెప్పాడు, ఇంకా ఏయే జనాంగాల ప్రజలను చేసుకోకూడదో కూడా వివరంగా తెలియజేశాడు. (నిర్గ. 34:11-16) 'యెహోవా చెప్పిన వాళ్లలో ఐగుప్తీయులు లేరు కదా' అని సొలొమోను అనుకుని ఉంటాడా? ఆయన అలా అనుకున్నా, ఆ ఆలోచన సరైనదేనా? నిజానికి, అన్యులను పెళ్లి చేసుకుంటే వాళ్లు సత్యారాధన నుండి తొలగిపోయేలా చేస్తారని యెహోవా చెప్పిన ప్రాముఖ్యమైన విషయాన్ని ఆయన పట్టించుకోలేదు.—ద్వితీయోపదేశకాండము 7:1-4 చదవండి.

సొలొమోను జీవితంలో జరిగిన సంఘటనలను ఒక హెచ్చరికగా తీసుకుని మనం ఎలా ప్రయోజనం పొందవచ్చు? సొలొమోను జీవితంలో జరిగిన సంఘటనలను మనం హెచ్చరికగా తీసుకుంటామా? "ప్రభువునందు మాత్రమే పెండ్లిచేసికొనవలెను" అని దేవుడిచ్చిన ఆజ్ఞను పట్టించుకోకుండా ఒక సహోదరి యెహోవాసాక్షి కాని ఒక వ్యక్తిని ప్రేమించి, తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించవచ్చు. (1 కొరిం. 7:39) మరి కొంతమంది స్కూల్ ఆటల పోటీల్లో పాల్గొంటూ, ఆదాయపు పన్నుల విషయంలో మోసం చేస్తూ, సిగ్గుకరమైన పనులు చేసి వాటిని కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలు చెబుతూ తమను తాము సమర్థించుకోవడానికి చూస్తారు.

అయితే మనం గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే, సొలొమోనులాగే మనం కూడా దేవుని ఆజ్ఞలకు వ్యతిరేకంగా నడుచుకుని, కుంటి సాకులతో దాన్ని సమర్థించుకోవడానికి ప్రయత్నించే ప్రమాదం ఉంది. యెహోవా సొలొమోనుపై ఎలా కనికరం చూపించాడు, కానీ దాని గురించి మనం ఏమి గుర్తుంచుకోవాలి? అయితే ఆసక్తికరంగా, అప్పటికే సొలొమోను వేరే దేశానికి చెందిన రాజకుమార్తెను పెళ్లి చేసుకున్నా, జ్ఞానం కోసం సొలొమోను చేసిన విజ్ఞప్తిని దేవుడు విని ఆయనకు జ్ఞానాన్ని, ధనసంపదలను ఇచ్చాడు. (1 రాజు. 3:10-13) సొలొమోను దేవుని ఆజ్ఞలను నిర్లక్ష్యం చేశాడు. అయినా యెహోవా ఆయనను వెంటనే రాజుగా ఉండకుండా తీసేశాడనో, ఆయనను గట్టిగా గద్దించాడనో సూచించేదేదీ బైబిల్లో లేదు. దీన్ని బట్టి, మనం మంటితో చేయబడిన అపరిపూర్ణ మానవులమనే విషయాన్ని దేవుడు మనసులో ఉంచుకుంటాడని అర్థమౌతోంది. (కీర్త. 103:10, 13, 14) అయితే, మనం చేసే పనులకు మనం ఎప్పుడో ఒకప్పుడు పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని గుర్తుంచుకోవాలి. చాలామందిని పెళ్లిచేసుకున్నాడు. దేన్ని పట్టించుకోనందువల్ల సొలొమోను ఎక్కువమందిని పెళ్లి చేసుకున్నాడు? పరమగీతములో సొలొమోను ఒక కన్యను పొగడుతూ ఆమె 60 మంది రాణుల కన్నా, 80 మంది ఉపపత్నుల కన్నా అందమైనదని అన్నాడు. (పరమ. 6:1, 8-10) కాబట్టి అప్పటికి ఆయనకు అంతమంది భార్యలు, ఉపపత్నులు ఉండి ఉంటారని తెలుస్తోంది.

వాళ్లలో ఎక్కువమంది సత్యారాధకులే అయినా లేదా అందరూ సత్యారాధకులే అయినా, మోషే ద్వారా దేవుడు ఏమి చెప్పాడంటే, ఇశ్రాయేలీయులపై రాజుగా ఉన్న వ్యక్తి, “తన హృదయము తొలగి పోకుండునట్లు అతడు అనేక స్త్రీలను వివాహము చేసికొనకూడదు.” (ద్వితీ. 17:17) అయితే, యెహోవా సొలొమోనుపై మళ్లీ కనికరం చూపించాడు. నిజానికి, బైబిలు పుస్తకమైన పరమగీతమును రాయడానికి సొలొమోనును ఉపయోగించుకోవడం ద్వారా దేవుడు ఆయనను ఆశీర్వదించాడు. సొలొమోను దేవుని నిర్దేశాన్ని నిర్లక్ష్యం చేసి కూడా శిక్ష పడకుండా తప్పించుకున్నాడనీ, మనం కూడా అలాగే తప్పించుకోవచ్చునీ ఇది సూచిస్తోందా? అలా సూచించడం లేదు గానీ దేవుడు కొంతకాలం పాటు సహనం చూపిస్తాడని అది తెలియజేస్తోంది. అయితే, దేవుని ప్రజల్లో ఒకరు ఆయన నిర్దేశాన్ని అలక్ష్యం చేసిన వెంటనే తగిన పర్యవసానాలను అనుభవించనంత మాత్రాన దానివల్ల ఎప్పటికీ చెడు పరిణామాలు ఉండవని చెప్పలేము. సొలొమోను ఇలా రాశాడని గుర్తుంచుకోండి, ‘దుష్క్రియకు తగిన శిక్ష శీఘ్రముగా కలుగకపోవుటచూచి మనుష్యులు భయమువిడిచి హృదయపూర్వకముగా దుష్క్రియలు చేయుదురు. దేవునియందు భయభక్తులు కలిగి ఆయనకు భయపడువారు క్షేమముగా ఉందురని నేను ఎరుగుదును.’—ప్రసం. 8:11-13. మనం ఆ ఉదాహరణలను గంభీరంగా తీసుకోవాలి, ఎందుకంటే పౌలు దైవప్రేరణతో ఇలా రాశాడు, “ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను.”—1 కొరిం. 10:11.

## 6. జ్ఞానులను ప్రభావితం చేసిన విషయాలు.

*ముగ్గురు జ్ఞానులు, శిశువుగా ఉన్న యేసుకు బహుమానాలు ఇస్తున్నట్లు చూపిస్తున్న దృశ్యం*

*"ముగ్గురు జ్ఞానులు" ఎవరు? వాళ్లు బేత్లెహేము "నక్షత్రాన్ని" వెంబడించారా? బైబిలు ఇచ్చే జవాబు. యేసు పుట్టాక ఆయనను చూడడానికి "ముగ్గురు జ్ఞానులు" లేదా "ముగ్గురు రాజులు" వెళ్లారని క్రిస్మస్ పండుగప్పుడు చర్చీల్లో చెప్తుంటారు. కానీ, బైబిలు వాళ్లను అలా వర్ణించట్లేదు. (మత్తయి 2:1) సువార్త పుస్తకాన్ని రాసిన మత్తయి వాళ్లను వర్ణించడానికి మాయీ అనే గ్రీకు పదాన్ని ఉపయోగించాడు. ఆ పదానికి, జ్యోతిష్యం-మంత్రతంత్రాలు లాంటివాటిలో నిపుణులు అనే అర్థం ఉండొచ్చు. * చాలా బైబిలు అనువాదాల్లో వాళ్ల గురించి చెప్తున్నప్పుడు "జ్యోతిష్యులు" లేదా "మాగై" అనే పదాలు ఉపయోగించబడ్డాయి. **

*ఎంతమంది "జ్ఞానులు" ఉన్నారు?*

*ఆ "జ్ఞానులు" రాజులా?*

*ఆ "జ్ఞానుల" పేర్లేంటి?*

*ఆ "జ్ఞానులు" యేసును చూడడానికి ఎప్పుడు వెళ్లారు?*

*ఆ "జ్ఞానులు" బేత్లెహేము "నక్షత్రాన్ని" వెంబడించేలా దేవుడే చేశాడా?*

ఎంతమంది "జ్ఞానులు" ఉన్నారు?

బైబిలు ఆ విషయం చెప్పడం లేదు. దీని గురించి చాలామందికి రకరకాల అభిప్రాయాలు ఉన్నాయి. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా ఇలా చెప్తుంది, "జ్ఞానులు 12 మంది ఉన్నారని ఆసియాలోని చాలామంది అనుకుంటారు. బహుశా, శిశువుకు ఇచ్చిన మూడు బహుమానాలు అంటే 'బంగారము సాంబ్రాణి బోళమును' బట్టి (మత్తయి 2:11) "జ్ఞానులు" ముగ్గురని యూరప్‌లో, అమెరికాలో ఉండే చాలామంది అనుకుంటారు."

ఆ "జ్ఞానులు" రాజులా?

క్రిస్మస్ కథలో వాళ్లను రాజులుగా చూపిస్తారు కానీ బైబిల్లో ఎక్కడా వాళ్లు రాజులు అని లేదు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా ప్రకారం, యేసు పుట్టిన వందల సంవత్సరాల తర్వాత ఆయన పుట్టుక గురించిన కథకు ప్రజలు కొత్త వివరాలు జోడించారు, ఆ సమయం నుండి ఆ జ్యోతిష్కుల్ని చాలామంది రాజులు అని పిలవడం మొదలుపెట్టారు.

ఆ "జ్ఞానుల" పేర్లేంటి? ఆ జ్యోతిష్కుల పేర్లేంటో బైబిలు చెప్పడం లేదు. కానీ కల్పిత కథల్లో వాళ్లకు గస్పార్, మెల్కియోర్, బాల్తాజార్ అనే పేర్లు ఉన్నాయని ద ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బైబిలు ఎన్‌సైక్లోపీడియా చెప్తుంది.

*ఆ "జ్ఞానులు" యేసును చూడడానికి ఎప్పుడు వెళ్లారు?*

*యేసు పుట్టి చాలా నెలలు గడిచాకే జ్యోతిష్యులు ఆయన్ని చూడడానికి వెళ్లి ఉండొచ్చు. ఇలా ఎందుకు చెప్పవచ్చంటే, రాజైన హేరోదు యేసును చంపాలని అనుకున్నప్పుడు రెండు సంవత్సరాలు, అంతకన్నా తక్కువ వయసున్న మగపిల్లలందర్నీ చంపేయమని ఆజ్ఞాపించాడు. జ్యోతిష్యుల నుండి ఆయన తెలుసుకున్న సమాచారాన్ని బట్టే ఆయన ఆ వయసు పిల్లల్ని చంపించాడు.—మత్తయి 2:16.*

*యేసు పుట్టిన రాత్రే జ్యోతిష్యులు ఆయన దగ్గరకు వెళ్లలేదు. బైబిలు ఇలా చెప్తుంది: "వాళ్లు ఇంట్లోకి వెళ్లినప్పుడు, ఆ పిల్లవాడు తన తల్లి మరియ దగ్గర ఉండడం చూశారు." (మత్తయి 2:11) దీనిబట్టి అప్పటికే యేసు కుటుంబం ఒక ఇంట్లోకి మారారని, ఆయన ఇంకా పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువుగా లేడని అర్థమౌతుంది.—లూకా 2:16.*

*ఆ "జ్ఞానులు" బేత్లెహేము "నక్షత్రాన్ని" వెంబడించేలా దేవుడే చేశాడా?*

*జ్యోతిష్యుల్ని యేసు దగ్గరకు నడిపించడానికి దేవుడే బేత్లెహేము నక్షత్రంగా పిలువబడే నక్షత్రాన్ని పంపించాడని కొంతమంది నమ్ముతారు. అయితే అది నిజం కాదనడానికి కొన్ని విషయాల్ని పరిశీలించండి. ఆ "నక్షత్రం" జ్యోతిష్యుల్ని ముందు యెరూషలేముకు నడిపించింది.*

బైబిలు ఇలా చెప్తుంది: “తూర్పు నుండి జ్యోతిష్యులు యెరూషలేముకు వచ్చి, ఇలా అడిగారు: ‘యూదుల రాజుగా పుట్టిన బాబు ఎక్కడున్నాడు? మేము తూర్పున ఉన్నప్పుడు ఆయన నక్షత్రాన్ని చూశాం; ఆయనకు సాష్టాంగ నమస్కారం చేయాలని వచ్చాం.’”—మత్తయి 2:1, 2.

జ్యోతిష్యుల్ని ముందు బేత్లెహేముకు నడిపించింది ఆ “నక్షత్రం” కాదుకానీ, రాజైన హేరోదు. తనకు పోటీ వస్తున్న “యూదుల రాజు” గురించి హేరోదు విన్నప్పుడు, వాగ్దానం చేయబడిన క్రీస్తు ఎక్కడ పుడతాడో కనుక్కున్నాడు. (మత్తయి 2:3-6) అది బేత్లెహేములో అని తెలిసినప్పుడు జ్యోతిష్యుల్ని అక్కడికి వెళ్లి, బాబు కోసం వెదికి, తిరిగి వచ్చి వివరాల్ని చెప్పమన్నాడు.

ఆ తర్వాతే జ్యోతిష్యులు బేత్లెహేముకు వెళ్లారు. బైబిలు ఇలా చెప్తుంది: “వాళ్లు రాజు చెప్పిన మాటలు విని, తమ దారిన తాము వెళ్లారు. అప్పుడు ఇదిగో! వాళ్లు తూర్పున ఉన్నప్పుడు చూసిన ఆ నక్షత్రం వాళ్లకు ముందుగా వెళ్తూ, ఆ పిల్లవాడు ఉన్న చోటికి వచ్చి పైన ఆగింది.”—మత్తయి 2:9.

ఆ “నక్షత్రం” కనిపించడం వల్లే యేసు ప్రాణం ప్రమాదంలో పడింది, ఎంతోమంది అమాయకులైన పిల్లలు చంపబడ్డారు. బేత్లెహేము నుండి జ్యోతిష్యులు బయలుదేరినప్పుడు, తిరిగి హేరోదు దగ్గరకు వెళ్లొద్దని దేవుడు వాళ్లను హెచ్చరించాడు.—మత్తయి 2:12.

## 7. నన్ను ప్రభావితం చేసిన జ్ఞాని జీవితము.

***అపోస్తలుడైన పౌలు జీవితం నన్ను ప్రభావితం చేసింది. దానికి గల కారణాలు.***

*పౌలు నుండి మనము నేర్చుకొనవలసిన పాఠములు. అపోస్తలుల కార్యముల గ్రంథములో సింహ భాగము లూకా గారు అపోస్తలుడైన పౌలు జీవితము, పరిచర్య లకు కేటాయించాడు. ప్రభువైన యేసు క్రీస్తు దేవుడు కాబట్టి ఆయనను లెక్కలోకి తీసుకోము. మానవుల వరకు లెక్కలోకి తీసుకొంటే, అపోస్తలుడైన పౌలు కంటే గొప్ప వ్యక్తి మరొకరు లేరు, ఆయన కంటే గొప్ప క్రైస్తవుడు మరొకరు లేరు, ఆయన కంటే గొప్ప సువార్తికుడు మరొకరు లేరు. ఆయన గొప్ప చారిత్రిక పురుషుడు.ప్రతి రోజూ ఒక్కసారైనా ఆయన నాకు గుర్తుకువస్తాడు. ఆయన మాటలో, ఆయన జీవితమో, ఆయన పనులో ఏదో ఒకటి నా మనస్సులో మెదులుతాయి. ఆయన జీవితము నుండి మనము నేర్చుకొనవలసిన సత్యాలు ఎన్నో ఉన్నాయి. ఆయన జీవితము నుండి 10 విషయాలు మీకు చూపించాలని నేను ఆశపడుతున్నాను.*

*1.పౌలు యొక్క మార్గము, 2.పౌలు యొక్క మారణ హోమం, 3.పౌలు యొక్క మారు మనస్సు, 4. పౌలు యొక్క మాణిక్యం, 5.పౌలు యొక్క మాగాణి, 6.పౌలు యొక్క మాటలు, 7. పౌలు యొక్క మాహాత్యము, 8.పౌలు యొక్క మానవత్వము, 9. పౌలు యొక్క మాతృత్వము 10. పౌలు యొక్క మాదిరి.*

అపో. కార్యములు 22:3. నేను కిలికియలోని తార్సులో పుట్టిన యూదుడను. అయితే ఈ పట్టణములో గమలీయేలు పాదములయొద్ద పెరిగి, మన పితరుల ధర్మశాస్త్రసంబంధమగు నిష్ఠయందు శిక్షితుడనై, మీరందరు నేడు ఉన్న ప్రకారము దేవుని గూర్చి ఆసక్తుడనైయుండి.... పౌలు కిలికియ లోని తార్సు అనే ఊరిలో జన్మించాడు. అది ప్రస్తుత టర్కీ దేశములో ఉంది. అది గ్రీకు సంస్కృతితో నిండిన పట్టణము. రోమన్ అధికారము క్రింద ఉన్న పట్టణము. పౌలు ఒక యూదుడు. ఆ మూడు సంస్కృతుల ప్రభావములో ఆయన పెరిగాడు.

జన్మత యూదుడు, గ్రీకు సంస్కృతిలో పెరిగాడు, రోమన్ చట్టాల క్రింద జీవించాడు. ఆ మూడు సంస్కృతులు ఆయనలో కలిసి ఉన్నాయి. దేవుని పరిచర్యలో అవి ఆయనకు ఉపయోగపడినాయి.

యూదుల సమాజ మందిరములోకి వెళ్లి యూదులతో మాట్లాడగలడు

గ్రీకుల యొద్దకు వెళ్లి గ్రీకులతో మాట్లాడగలడు

రోమన్ల యొద్దకు వెళ్లి రోమన్లతో మాట్లాడగలడు. **అపొస్తలుడైన పౌలు అనేకమైన విశేషమైన కృప వరములు కలిగి ఉన్నాడు. అతడు కలిగి ఉన్న వరములను లేదా తలంపులను దేవుని యొక్క జ్ఞానము చేత సద్వినియోగం చేశాడు. దేవుని మహిమ కొరకు వాటిని వినియోగించాడు. సువార్త పరిచర్య కొరకు, నశించిపోతున్న ఆత్మలను రక్షణ కొరకు దేవుడు తనకిచ్చిన దైవ జ్ఞానముతో ఉపయోగించడం నన్ను ప్రభావితం చేసింది.**

## 8. దానియేలు తో నా జీవితమును పోల్చగలను.

***నేను ప్రార్థనా జీవితమును ఎక్కువగా కోరుకుంటాను, దేవుని యందు ప్రార్థన జీవితంలో ఎదగాలని ఆశపడుతూ ప్రార్థనా సమయము కోరుకుంటాను, అలాగే శ్రమల సమయములో ప్రార్థన జీవితము ద్వారా అనేక సార్లు దేవుని సహాయము పొందుతున్నాను. దైవ జ్ఞానము కలిగిన దానియేలు కూడా ప్రార్థన పరుడు. ప్రార్థనా జీవితమును ఆటంక పరిశోధనలు శ్రమలు అతనికి కలిగే అయినా అతడు లొంగి పోలేదు. దానియేలు జీవితంలో వలే నా జీవితంలో కూడా ప్రార్థనా జీవితముకు ఆటంకములు, శోధనలు కలిగాయి అందువలన దానియేలు జీవితముతో నా జీవితమును పోల్చుకోగలను.*** *దానియేలు భక్తుడు కాలములో రాజగు నెబుకద్నెజరు బంగారు ప్రతిమ చేయించి, దాని పూజించని వారిని అగ్నిగుండములో వేసాడు. అగ్నిగుండములో మహాభక్తుడైన "దానియేలుని" వేయకుండా కేవలము "షద్రకు, మేషాకు , అబేద్నగో" అను ముగ్గురిని మాత్రమే వేసాడు. ఎందుకు దానియేల్ ను అగ్నిగుండములో వేయలేదు ?*

👉 *దానియేలు ఆ ప్రతిమను పూజించలేదు. అయినా అగ్ని గుండములో వేయబడలేదు. ఇలాంటిదే మరొక విచిత్ర సంఘటన ఇదే దానియేలు గ్రంధములో వ్రాయబడింది . రాజగు దర్యావేషు కాలములో రాజుకు తప్ప మరి ఎవరికైనా ప్రార్థన చేస్తే సింహాల గుహలో పడద్రోయమని శాసనము చేయబడింది. అప్పుడు దానియేలు మాత్రమే సింహాల గుహలో పడద్రోయ బడ్డాడు కానీ షద్రకు, మేషాకు , అబేద్నగోలు సింహాల గుహలో పడద్రోయబడలేదు.*

ప్రాణాలు తెగించిమరి అగ్నిగుండములోకి వెళ్లిన ఈ ముగ్గురూ దేవునికి ప్రార్ధన చేసి ఉండరా ?! తప్పకుండా ప్రార్ధన చేసే ఉంటారు కానీ సింహాల గుహాలో పడద్రోయబడలేదు.

👉*అదే ఎందుకు దానియేలు ఎందుకు అగ్ని గుండములో వేయబడలేదు ?

👉 *షద్రకు, మేషాకు , అబేద్నగోలు ఎందుకు సింహాల గుహాలో పడద్రోయబడలేదు?

👉*వాళ్ళు అందరూ ఒకే కాలములో బ్రతకలేదా ?

♻️ *వాళ్ళందరూ స్నేహితులు , దాదాపు సమాన వయస్సు కలవారు. వాళ్ళ నలుగురు బ్రతికివుండగానే ఈ రెండు సంఘటనులు జరిగాయి.*

👉కానీ ఈ బేధము వెనక దేవుడు మనకు ఒక ముఖ్యమైన పాఠము నేర్పాలనుకున్నాడు .

🔺 *ఎప్పుడైనా సాతాను ఒక శోదనగాని,శ్రమగాని విశ్వాసులందరి మీదకి తీసుకుని వస్తాడో అప్పుడు అందరు విశ్వాసులు ఒకేలా శ్రమపడరు,ఒకేలా శోధింపబడరు.*

👉 ఆ శ్రమ లేదా శోధన యొక్క ప్రభావము కొందరి మీద అధికముగా ఉంటుంది,కొందరి మీద తక్కువగా ఉంటుంది , కొందరి మీద అసలు ఉండనే ఉండదు.

👉సాతాను ఒక కుటుంబాన్ని శోధించాలి అనుకున్నాడు అనుకో ఆ శోధన కుటుంబములో అందరి వ్యక్తులకు ఒకేలా ఉండదు.

▪ ఒకొక్కసారి ఆ శోధన భార్యకు ఎక్కువగా ఉంటుంది ,

▪ మరొకసారి ఆ శోధన భర్తకు ఎక్కువగా ఉంటుంది ,

▪ఇంకొకసారి ఆ శోధన పిల్లలకు ఎక్కువగా ఉంటుంది.

👉 *సాతాను హిట్ లిస్ట్ లో ఎవరువుంటారో, దేవుడు ఎవరిని అనుమతిస్తాడో వాళ్లే ఎక్కువగా శోదించబడతారు.*

🔺 దీనికి చక్కటి ఉదాహరణ మన యేసయ్య లూకా 22:31లో చెప్పాడు . ఇక్కడ మన ప్రభువు *"సీమోనూ, సీమోనూ, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని"* అంటున్నాడు .

👉 ఇక్కడ యేసయ్య... సాతాను *"మిమ్మును"* శోధిస్తాడు అని అందరి గురించి చెబుతూ *సీమోనూ పేతురు యొక్క విశ్వాసము మాత్రమే తప్పిపోకుండునట్లు వేడుకున్నాడంట .*

👉 *అంటే సాతాను... శిష్యులందరిని శోదించబోతున్నప్పటికీ, ఆ శోధన యొక్క ప్రభావము మాత్రము పేతురు మీద ఎక్కువగా ఉండబోతుంది.*

👉 సాతాను హిట్ లిస్ట్ లో ఈసారి పేతురు వున్నాడు, నన్నెరుగనని ముమ్మారు అబద్ధము చెబుతాడు అని ముందే తెలిసి యేసయ్య ముందుగానే ప్రార్థన చేసాడు.

🔺 *అదేవిధముగా బబులోను దేశములో 'అగ్నిగుండములో పడద్రోయబడుట' అనే శోధన అందరికి వచ్చినప్పటికీ సాతాను హిట్ లిస్ట్ లో మాత్రము షద్రకు, మేషాకు , అబేద్నగో మాత్రమే వున్నారు.*

🔺 *కానీ దానియేలు ఆ హిట్ లిస్ట్ లో లేడు . అలాగే ' సింహల గుహలో పడద్రోయబడుట 'అనే శోధన అందరికి వచ్చినప్పటికీ సాతాను హిట్ లిస్ట్ లో మాత్రము దానియేలు మాత్రమే వున్నాడు కానీ షద్రకు, మేషాకు , అబేద్నగోలు లేరు . వాళ్ళను ఏదోరకంగా దేవుడు ఆ శోధన నుండి తప్పించాడు. బైబిల్ గ్రంధము మాత్రమే భవిష్యత్ గురించి చెబుతుంది. కొత్తనిబంధనలో ప్రకటన గ్రంధము యేసు రెండవ రాకడ గురించి , భవిష్యత్ సంఘటనలు గురించి చెప్పే గ్రంధము. పాతనిబంధనలో కూడా ఇలాంటి గ్రంధమే వుంది అది దానియేలు గ్రంధము, ఈ గ్రంధము కూడా భవిష్యత్ సంఘటనలు గురించి చెబుతుంది .*

👉 దానియేలు గ్రంధాన్ని బైబిల్ పండితులు *"పాతనిబంధన ప్రకటన గ్రంధము"* అంటారు. ఎందుకంటే *ఈ రెండు గ్రంధాలు యేసు రెండవ రాకడ గురించి , అబద్ధ క్రీస్తు గురించి , అప్పుడు వుండే పరిస్థితుల గురించి ముక్తకంఠముతో చెబుతాయి.*

👉 అబద్ధ క్రీస్తు కాలములో వాడు చేసిన ప్రతిమకు నమస్కరించకుండా , 666 ముద్ర వేయించుకొనకుండా ఆ యేసుని నమ్ముతున్నవారిని నరికి చంపేయండి (ప్రకటన13:15) అని అబద్ధ క్రీస్తు ఆజ్ఞాపిస్తాడు.

👉*ఎలాగైతే నెబుకద్నెజరు చేసిన బంగారు ప్రతిమకు నమస్కరించకపోయినా దానియేలు ఆ అగ్నిగుండములోకి వెళ్లలేదో ,అలాగే కొందరు అబద్ధ క్రీస్తు చేసిన ప్రతిమను నమస్కరించపోయినా , 666 ముద్ర వేసుకోకపోయినా బ్రతికే వుంటారు.*

👉చాలామంది ఎవరైతే హతసాక్షులగా ఉండటానికి దేవుని చేత నిర్ణయించబడ్డారో వాళ్ళు మాత్రమే చంపబడతారు . మిగిలిన వారు మాత్రమూ ఎదో ఒక విధముగా విచిత్రముగా దానియేలులా కాపాడబడతారు, పోషించబడతారు .

🔺యేసు తప్ప వేరొక రక్షణ మార్గములేదనిగళమెత్తి చాటుదాం .చెప్పడము మాత్రమే మన బాధ్యత. ప్రపంచ చరిత్ర ఎంతటి చీకటి పరిస్థితి లో ఉన్నప్పటికీ, తన దేశానికి ఎంతటి దుర్గతి పట్టినప్పటికీ, తన చుట్టూ ఉన్న పరిస్థితులు యెంత విషాదకరముగా ఉన్నప్పటికీ, తనను నమ్ముకున్న వాడిని దేవుడు వదలిపెట్టడు. తన మీద విశ్వాసం నిలిపినవాడిని ఆయన పరిత్యజించడు. దానియేలు బబులోను దేశములో చెరపట్టబడి ఉన్నాడు. యెరూషలేముకు జరిగిన ఘోర విధ్వంసాన్ని అతను చూశాడు. తన ప్రజలను నెబుకద్నెజరు సైన్యాలు పాశవికముగా సంహరించడం అతడు చూశాడు. దేవుని ఆలయము నేలమట్టం చేయబడడం చూసి దిగ్భ్రాంతి చెందాడు. తన దేశం సర్వనాశనం చేయబడడం కళ్ళారా చూసాడు. ఆయన ఉన్న స్థితిగతులలో దేవుడు లేడు, పాడు లేదు అని నాస్తికుడిగా మారడం చాలా సులువు. కానీ దానియేలు తన దేశాన్ని విచ్ఛిన్నం చేసిన శత్రువుల దేశంలో పరాయి వాడుగా ఉన్నప్పటికీ, తన విశ్వాసాన్ని దేవుని మీద నిలిపాడు.

## 9. ఈ బైబిల్ స్టడీ లో నేర్చుకున్న విషయాలు.

అనేక మంది క్రైస్తవులు దేవుని వాక్యమును వెదకకుండా శరీర సంబంధమైన జ్ఞానము కొరకు వేదకుచున్నారు. నా ప్రజలు జ్ఞానము లేక నశించుచున్నారని దేవుడె మనతో చెప్పి యున్నాడు ... (హోషేయ 4:6).

లోక జ్ఞానమనే సంపదతో పౌలు విద్యావంతుడై యున్నాడు. అతడు తనను గురించి తాను ఇతరుల కంటే ఉత్తమముగా ఆలోచిస్తూ క్రైస్తవులను చంపుటకు వెదకుచున్నాడు. కృతజ్ఞతా పూర్వకముగా, దేవుడు తాను ఇతర ప్రణాళికలను కలిగి యున్నాడు మరియు అతని జీవితము పూర్తిగా మార్చబడునట్లు పౌలు యొక్క మార్గములో తనను తాను ప్రత్యక్ష పరచుకున్నాడు.

లోకజ్ఞానం కోరుతూ ఆత్మీయ జ్ఞానం యొక్క ప్రాముఖ్యతకు పోల్చలేమని పౌలు గ్రహించినప్పుడు, అతను దానిని అనుసరించాలని మాత్రమే నిర్ణయించుకున్నాడు.

పౌలులాగే మనం కూడా ఆధ్యాత్మిక విషయాలను నేర్చుకోవడంలోని ప్రాముఖ్యతను గ్రహించాలి. లోక విషయాలను కోరుకోకుండా, మన మనస్సులో వాటిని నింపుటకు బదులు, మనము చదివి అధ్యయనం చేయాలి, ధ్యానం చేయాలి మరియు దేవుని వాక్యముతో మన మనస్సులను నింపాలి.

దేవుని అద్భుత సత్యాలతో కూడిన బైబిల్ ఇంట్లో ఉన్నా రోజుల తరబడి దాని జోలికి వెళ్లకుండా విశ్వాసి ఉంటున్నాడంటే, దేవుడంటే 'ఆకలి' మందగించిందని, ఆకలి లేక పౌష్టికాహార లోపం ఏర్పడి అతని జీవితం అన్ని రకాల అనర్థాలకూ కారణమైందని అర్థం. తాను స్థాపించిన కొరింథీ చర్చిలో అసూయలు, కలహాలు, విభేదాలు, విభజనలకు 'ఆత్మీయపౌష్టికాహార సమస్యే' కారణమని. ఆ చర్చికి రాసిన మొదటి లేఖలో పౌలు వాపోయాడు. 'అప్పట్లో మీరు బలహీనులు కాబట్టి నేను మిమ్మల్ని పాలతో పోషించాను. కాని ఇంతగా ఎదిగిన తర్వాత కూడా మీరింకా పాలే తాగే స్థితిలోనే ఉన్నందువల్ల మరింత బలహీనులై, 'నేను పౌలు వాడను, నేను అపోలో వాడను, నేను కేఫా(పేతురు) వాడను, నేను క్రీస్తు వాడను' అంటూ నాలుగు వర్గాలుగా చీలిపోయి శరీరసంబంధుల స్థాయికి దిగజారారు' అని పౌలు బాధపడ్డాడు( 1:12, 3:1–9). అది కుటుంబమైనా, చర్చి అయినా, దేశమైనా ఆత్మీయ జ్ఞానం కొరవడితే 'అనైక్యత' ప్రబలి, మానసిక శాంతి కరువై అన్ని అనర్థాలకూ రాచబాట వేస్తుంది. పరలోకానందంతో వెలిగిపోవలసిన జీవితాలు,కుటుంబాలు, సమాజం, చర్చిల్లో అశాంతి నిండిన నరకపు చీకట్లు కమ్మడానికి దేవుడంటే 'ఆకలి'మందగించి ఏర్పడిన 'ఆత్మీయ పౌష్టికాహార లోపమే' ప్రధాన కారణం. కొరింథీ పట్టణం గ్రీసులో ఏడు లక్షల మంది జనాభా కలిగిన గొప్ప వర్తకపు పట్టణం. కాని బోలెడు డబ్బున్న కొరింథీలో ప్రజలు మద్యం, జూదం, వ్యభిచారం వంటి వ్యసనాలకు బానిసలై జీవితాలను, కుటుంబాలను ఛిద్రం చేసుకొని భ్రష్టులవుతున్నారు.

అలాంటి కొరింథీలో పౌలు సువార్త ప్రకటించినప్పుడు మొదట బాగా వ్యతిరేకత ఎదురైంది. అయితే దేవుడు 'ఇక్కడ నాకు చాలా జనముంది, ధైర్యంగా మాట్లాడు' అంటూ పౌలును బలపర్చగా, ప్రయాసపడి ఈ చర్చిని స్థాపించాడు (అపో.కా.18:5-11). 'ఈ పట్టణంలో నాకు చాలా జనముంది' అని ఆరోజు ప్రభువంటే అక్కడొక గొప్పచర్చి అవుతుందనుకున్నాడు కాని, 'కొరింథీ పట్టణంలో భ్రష్టులైన చాలా మందికి నా అవసరం అంటే దేవుని అవసరం ఉంది, 'కొరింథీ చర్చి' నా ప్రతినిధులుగా వారిని సరిదిద్ది పరలోకపు ఆనందంతో నింపాలన్నదే నాటి దేవుని మాటల అంతరార్థమని పౌలుకు ఇప్పుడర్థమవుతోంది. భ్రష్టులైన వారికి వారికి వెలుగు చూపించి సరిదిద్దే లైట్ హౌస్‌గా దేవుడు కొరింథీ చర్చిని నియమిస్తే, అసలు లైట్ హౌస్ లోనే చీకటి కమ్ముకున్న విషాదం కొరింథీ చర్చిది, ఈ నాటి మనందరిదీ కూడా!! గొప్ప దైవసేవకుడు, 'సాల్వేషన్ ఆర్మీ' సంస్థాపకుడు విలియం బూత్ ఒకసారి తన ఏడేళ్ల కొడుకు ఎడ్వర్డ్ బూత్ ను లండన్ లో ఒక బార్ కు తీసుకు వెళ్ళాడు. 'జూదం, మద్యపానంతో నిండిన ఈ బార్ కు నన్నెందుకు తెచ్చావు నాన్నా?' అని ఎడ్వర్డ్ అడిగితే 'వీళ్లంతా దేవుని పిల్లలే. కాని దారి తప్పారు. వారిజీవితాలు సరిదిద్దే గొప్ప సేవ నీవు చెయ్యాలని చెప్పడానికే ఇక్కడికి తెచ్చాను' అన్నాడు విలియం బూత్. తండ్రిని మించిన తనయుడుగా ఎడ్వర్డ్ బూత్ ఆ తర్వాత చేసిన అద్భుతమైన సేవ ఫలితంగా లండన్‌లోని బార్లు, జూదం జరిగే కేంద్రాలు మూతపడ్డాయి. లోకానికి వెలుగు చూపించాల్సిన బాధ్యత చర్చిది. కాని చర్చిలోనే చీకటి నిండితే అది వెలగని లైట్ హౌస్ లాంటిదే!!

"మనమందరము విశ్వాసము విషయంలోను, దేవుని కుమారుని జ్ఞానము విషయంలో ఏకత్వమును పొంది, సంపూర్ణులము అగువరకు.. సమాధానము అను బంధముచేత ఆత్మ కలిగించే ఐక్యమును కాపాడుకోవాలి" (ఎఫెసీ4:1,11,12). కొన్ని విషయములలో విశ్వాసులు ఏకీభవించకపోవచ్చును. క్రీస్తు తన యొక్క సంఘమును తనతో కూడా తీసుకొని వెళ్ళుటకు వచ్చేముందుగానే సంఘము మహా శ్రమల గుండా వెళుతుందనే విషయంలో నాతో మీరు అంగీకరించకపోవచ్చు. అటువంటి అభిప్రాయ భేదములు మనలో ఉండవచ్చును. మనమందరము విశ్వాస సంబంధమైన అన్ని విషయములలో ఏకత్వము పొందేవరకు, మనము ఆత్మలో ఒకటైయుండాలి. మనము ఆత్మలో ఒకటైయుండుటకు మరియు విశ్వాస సంబంధమైన అన్ని విషయములలో ఏకమవ్వనవసరము లేదు.

"మనము సంపూర్ణులమగువరకు అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు" మనము అంతకంతకు క్రీస్తులో వృద్ధిపొంది ఎదగాలి (ఎఫెసీ 4:12). మనమును మరియు ఇతరులు సంపూర్ణపురుషులు అగుటయే మన గురి అయియుండాలి. అందువలన మనమికమీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయములచేత వంచనతోను, తప్పు మార్గమునకులాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగుర గొట్టబడిన వారమైనట్లుండక, మనము ఆత్మీయముగా అంతకంతకు ఎదగాలి (ఎఫెసీ 4:14).

మనము వివేచించుటలో ఎదుగునట్లు మోసకరమైన మరియు తప్పుడు బోధలు వినుటకు దేవుడు మనలను అనుమతిస్తాడు. లేనట్లయితే వివేచనలో మనము ఎదుగలేము. అందువల్లనే అనేకమంది మోసగాళ్ళు మరియు అబద్ధ ప్రవక్తలు క్రైస్తవ్యంలో ఉండునట్లు దేవుడు అనుమతిస్తాడు. ఆవిధముగా మనము ఎవరి ఆత్మ సరియైనదో లేక ఎవరి ఆత్మ సరియైనదికాదో వివేచిస్తాము. మనము ఇతరులను తీర్పుతీర్చము. కాని మనము వివేచించాలి. ఆ విధముగా మన ఆత్మీయ సున్నితత్వము చురుకుగా పనిచేస్తుంది.

ఎఫెసీ 4:15లో క్రీస్తువలె ఉండుటకు మనము అన్ని విషయములలో ఎదుగు నిమిత్తము ప్రేమ కలిగి సత్యము చెప్పాలని కోరబడుచున్నాము. ఇక్కడ సత్యముకు మరియు ప్రేమకు మధ్య ఉన్న సమతుల్యతను చూస్తాము. మనము ఎల్లప్పుడు సత్యమే చెప్పాలా? అవును చెప్పాలి. కాని ఏవిధముగా చెప్పాలి. మనము ఎల్లప్పుడు ప్రేమతోనే సత్యము చెప్పాలి. నీవు ప్రేమతో సత్యమును చెప్పనట్లయితే, ప్రజల యెడల నీకు ప్రేమ కలిగే వరకు వేచియుండాలి. ప్రేమ అనే పలకమీద సత్యము అనే పెన్నుతో వ్రాయవచ్చును. నీవు పలక లేకుండా సత్యమును వ్రాసినట్లయితే, అది గాలిలో వ్రాసినట్లుండును. నీవు వ్రాసినదేమిటో ఎవరికి అర్థము కాదు. సమాజములో గాని లేక వ్యక్తిగతముగా గాని ఎల్లప్పుడు ప్రేమతో మాట్లాడాలి. ఆ విధముగా మనము మనకు శిరస్సైయున్న క్రీస్తుమూలముగా అన్ని విషయములలో క్షేమాభివృద్ధి పొంది శరీరముగా అభివృద్ధి పొందెదము.

"ఆయన శిరస్సయియున్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలో నున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు ఆభివృద్ధి కలుగజేసికొనుచున్నది" అని ఎఫెసీ 4:16లో పౌలు చెప్పుచున్నాడు.

ఇక్కడ కీళ్ళు సహవాసము గూర్చి చెప్పుచున్నవి. ఒక చేతిలో ఎన్ని కీళ్ళు ఉన్నవో చూడండి. భుజము దగ్గర ఒకటి, మోచేతి దగ్గర ఒకటి మరియు ప్రతి వేలుకు ఒకటి చొప్పున మొత్తం 17 కీళ్ళు ఉండును. ఈ కీళ్ళు మనము సులభముగా పనిచేయుటకు సహకరిస్తాయి. నీ మోచేయి పైభాగము మరియు క్రిందిభాగము బలముగా ఉండి, మీ మోచేయి వంగనట్లయితే నీచేతితో ఏమిచేయగలవు? ఏమిచేయలేవు. కేవలము బలము కలిగియుండుట మాత్రమే నీ చేయిని ఉపయోగకరముగా మార్చలేవు. కీళ్ళు కూడా పనిచేయాలి. ఇప్పుడు దీనిని క్రీస్తు శరీరమైన అవయవమునకు అమర్చుదాము. ఇక్కడ ఒక మంచి సహోదరుడు నీ మోచేయి పైభాగము వలె బలముగా ఉన్నాడు మరియు ఇంకొక మంచి సహోదరుడు నీ మోచేయి క్రింది భాగము వలె బలము కలిగియున్నాడు. కాని వారిద్దరు కలిసి సహవాసము చేయలేరు. ఈనాటి క్రైస్తవ్యంలో ఉన్న బాధాకరమైన విషయం ఇది. మానవ శరీరములోనైతే దానిని కీళ్ళ జబ్బు అంటారు మరియు అది ఎంతో బాధాకరముగా ఉంటుంది. అనేక స్థానిక సంఘములు ఈ కీళ్ళ జబ్బులు కలిగియున్నవి. మన కీళ్ళు సరిగా పనిచేసినప్పుడు, శబ్దము రాదు.

కాని నీ శరీరములో ఈ జబ్బు ఉన్నట్లయితే నీవు కదిలినప్పుడెల్లను శబ్దము వస్తుంది. కాని కీళ్ళు బాగుగా పనిచేసినట్లయితే అక్కడ శబ్దమే రాదు. ఒకరియెడల ఒకరికి మనకు ఉన్న సహవాసము ఆవిధముగా ఉండాలి. నీ విషయంలో ఆ విధముగా ఉన్నట్లయితే ఆ జబ్బుకి కావలసిన మందును వాడాలి. అదేమనగా నీవు దేవుని జీవాన్ని సమృద్ధిగా పొందునట్లు నీ స్వజీవానికి చచ్చిపోవాలి. అప్పుడు నీవు స్వస్థత పొంది మరియు ఇతరులతో నీ సహవాసము మహిమకరముగా ఉండును. క్రీస్తు శరీరములో ఇదియే దేవుని చిత్తము.

బుద్ధి విజ్ఞాన సర్వ సంపదలు క్రీస్తు నందే గుప్తమై యున్నవి. జరిగిన సంగతులు జరుగుతున్నవి. జరుగబోవునవి తెలిసినవాడు. కనుకనే మనం ఎలా ఉండాలో? ఎటువైపు నడవకూడదో? ఎక్కడ నిలువకూడదో? ఎక్కడ కూర్చోకూడదో? ఏది ధ్యానించాలో? ఎలా ధ్యానించాలో అంతా విపులంగా వేల సంవత్సరాల క్రితమే తెలియజేశాడు. నెబుకద్నెజరు ఒక కలగన్నాడు. కలవరపడి, కల భావాన్ని తెలియజేయుమని శకునగాండ్రను గారడీ విద్యగల వారిని మాంత్రికులను కల్దీయులను పిలిపించాడు. వారు కల భావాన్ని వివరించలేక పోయారు. అయితే దేవుని జ్ఞానంతో కలనూ కల భావాన్ని కూడా దానియేలు వివరించాడు. యెహోవా దేవుడు అనంత జ్ఞాని. గనుక ఆయనను వెంబడించిన వారికి ఆ జ్ఞానం లభిస్తుంది. ఆయన యందలి భయభక్తులే జ్ఞానానికి మూలం.

తన జ్ఞానముచేత ఆకాశమును కలుగజేసెను. భూమిని నీళ్ల మీద పరచెను. పగటి నేలుటకు సూర్యుని రాత్రి నేలుటకు చంద్రుని నక్షత్రములను చేసెను.

ఆయన కృప నిరంతముండును. శూన్య మండలంపైని ఉత్తర దిక్కున నున్న ఆకాశ విశాలమును ఆయన పరచెను. శూన్యముపైన భూమిని వ్రేలాడదీసెను. భూమి శూన్యంలో వేలాడుతోందని బైబిల్‌లో 4 వేల సంవత్సరాల క్రితమే వ్రాయించాడు ప్రభువు. వాటి క్రింద మేఘములు.. మేఘములలో నీళ్లను బంధించాడు. దాని మీద మేఘాలను వ్యాపింపజేసి ఆయన తన సింహాసన ప్రకాంతిని మరుగుపరచాడు. ఇవి ఆయన కార్యములలో స్వల్పములు. జ్ఞానమును విడువక యుండిన యెడల అది నిన్ను కాపాడును. దానిని ప్రేమించిన యెడల నిన్ను రక్షించును. భూదిగంతములను సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు. ఆయన సొమ్మసిల్లడు. అలయడు. సొమ్మసిల్లిన వారికి ఓదార్పునిస్తాడు. శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేస్తాడు. అందరి హృదయ రహస్యములు ఎరిగిన వాడాయన. మనలను సృష్టించి ఆకాశము నుండి భూలోక వాసులందరి వైపు చూస్తున్నాడు.

మనలను సృష్టించిన సంగతి మనకు తెలియజేసి, పాపములో పడిపోకుండా మనలను రక్షించటానికి నరావతారిగా ఈ లోకానికి వచ్చి, రక్తం చిందించి, ప్రాణము పెట్టి మనలను విమోచించాడు.

మన తలంపులు.. మన ప్రవర్తన - నడక.. హృదయములో నుండి వచ్చు ప్రతి మాటా.. దేవునికి తెలుసు. ప్రభువు ఆజ్ఞ నుండి ఎక్కడికి పారిపోగలం? ఆకాశంలో ఎక్కడ ఉన్నా? పాతాళంలో ఎక్కడ దాక్కున్నా.. సముద్ర గర్భంలో ఉన్నా, చీకటిలో ఉన్నా ఆయన నుండి ఏ మనుష్యుడును తప్పించుకోలేడు.

## 10. అవగాహన ముగింపు.

*తల్లి గర్భమున మనలను నిర్మించినవాడు, పిండముగా నుండగా చూసిన వాడు ఆయనే. ప్రతి మాట, చూపు, తలంపు, కష్ట నష్టములు, వేదన, బాధ, ఇరుకు ఇబ్బందులూ అన్నీ ఎరిగినవాడు. దీనులకు అండగా ఉండి ఆపదలలో చిక్కుబడిన సంగతి తెలుసుకొని శత్రువు నుండి విడిపించగలడు.*

*ఆయన మాటలు పాటించి.. ఆయన ఆజ్ఞలను హృదయములో ఉంచుకొని.. పిల్లలకు వాటిని బోధించాలి. కూర్చుండునప్పుడు.. నడచునప్పుడు.. ఏ విషయంలోనైనా ఆయన ఆజ్ఞలను గురించి మాట్లాడుకోవాలి. సూచనగా వాటిని చేతికి కట్టుకొని.. కన్నులకు కనిపించేటట్టు ద్వారముల మీద వ్రాసి ఉంచుకొన్నట్లయితే అది మనకు సూచనగా ఉండటమే కాదు.. మేలు కలుగజేస్తుంది.*

*అయితే ప్రస్తుతం జరుగుతోంది ఏమిటి? దేవుని మాటల స్థానంలో ఆజ్ఞల స్థానంలో ఏం చోటు చేసుకుంటున్నాయో మనందరికీ తెలుసు. కూర్చున్నప్పుడు.. నించున్నప్పుడు.. పడుకొన్నప్పుడు.. వంటింట్లో.. డ్రైవింగ్‌లో... చదువుకొనేటప్పుడు - ఏ సమయంలోనైనా.. ఆఖరికి తల్లితోనో తండ్రితోనో.. కుటుంబ సభ్యులతోనో.. భార్యతోనో.. భర్తతోనో మాట్లాడే సమయంలోనూ ముందుగా మొబైల్ దర్శనం చేసుకొంటున్నారు. ధ్యాస ధ్యానం అంతా సెల్‌ఫోనే. పక్కపక్కన ఉన్నా.. ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ మాటలు ఉండవు. ఆత్మీయ పలకరింపు ఉండదు. సహవాసం ఉండదు. కూడిక ఉండదు.*

*యెహోవా యందలి భయభక్తులే జ్ఞానమునకు మూలము. దుష్టత్వాన్ని విడిచిపెట్టి వివేకాన్ని అంది పుచ్చుకోవాలి. దేవుని ఆజ్ఞలను పాటించి తల్లిదండ్రులను గౌరవిస్తూ, జ్ఞానాన్ని సంపాదించుకొని సంతోష సమాధానాలతో సుఖంగా జీవిస్తూ అనేకులకు ఆశీర్వాదకరంగా మనం ఉండాలి.యెహోవాను గూర్చిన జ్ఞానము'*

*పౌలు విద్యావేత్త అయినప్పటికీ ఆయన ఇలా చెప్పాడు: "మీలో ఎవడైనను ఈ లోకమందు తాను జ్ఞానినని అనుకొనిన యెడల, జ్ఞాని అగునట్టు వెఱ్ఱివాడు కావలెను. ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే." (1 కొరింథీయులు 3:18, 19) మానవజాతికి నిజంగా అవసరమైన జ్ఞానాన్ని దేవుడు మాత్రమే అందించగలడు. దానిని గురించి సామెతలు 2:1-6 ఇలా చెబుతోంది: "నా కుమారుడా, నీవు నా మాటల నంగీకరించి నా ఆజ్ఞలను నీయొద్ద దాచుకొనినయెడల జ్ఞానమునకు ["బుద్ధికి," NW] నీ చెవియొగ్గి హృదయపూర్వకముగా వివేచన నభ్యసించినయెడల తెలివికై ["అవగాహన కొరకై," NW] మొఱ్ఱపెట్టినయెడల వివేచనకై మనవి చేసినయెడల వెండిని వెదకినట్లు దాని వెదకిన యెడల దాచబడిన ధనమును వెదకినట్లు దాని వెదకినయెడల యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట యెట్టిదో నీవు గ్రహించెదవు ["అవగాహన చేసుకొంటావు,"NW] దేవుని గూర్చిన విజ్ఞానము నీకు లభించును. యెహోవాయే జ్ఞానమిచ్చువాడు ["బుద్ధికి," NW] తెలివియు ["జ్ఞానము," NW] వివేచనయు ఆయన నోటనుండి వచ్చును."*

మంచి హృదయాలచే ప్రేరేపించబడిన వారు దేవుడిచ్చిన జ్ఞానాన్ని సరియైన రీతిలో ఉపయోగించడం ద్వారా బుద్ధిపై అవధానాన్ని నిలుపుతారు. తాము తెలుసుకుంటున్న వాస్తవాల్ని జాగ్రత్తగా అంచనా వేయడం ద్వారా వివేచించేందుకు వారు తమ హృదయాల్ని మరల్చుతారు. నిజానికి, ఓ అంశంలోని విషయాలు ఒకదానికొకటి ఎలా సంబంధం కల్గివున్నాయో చూసే అవగాహనను లేదా సామర్థ్యాన్ని వారు ఆహ్వానిస్తారు. యథార్థ హృదయంగల వ్యక్తులు వెండి కొరకు త్రవ్వినట్లు, దాచబడిన నిధి కొరకు వెదకినట్లుగా కృషిసల్పుతారు. అయితే ప్రతిస్పందించే హృదయాలుగల వారు ఏ గొప్ప నిధిని కనుగొంటారు? అది 'దేవుని గూర్చిన జ్ఞానమే.' అదేమిటి? సరళంగా చెప్పాలంటే అది దేవుని వాక్యమైన బైబిల్లో కనుగొనబడిన జ్ఞానమే.

దేవుని గూర్చిన జ్ఞానం శ్రేష్ఠమైనది, నిలకడయైనది, జీవాన్ని అనుగ్రహించేది. అది ఆత్మీయ ఆరోగ్యాన్ని పెంపొందింపజేస్తుంది. పౌలు తిమోతిని ఇలా ఉద్బోధించాడు: "క్రీస్తుయేసునందుంచవలసిన విశ్వాస ప్రేమలు కలిగినవాడవై, నీవు నావలన వినిన హితవాక్య ప్రమాణమును ["ఆరోగ్యకరమైన పదాల నమూనాను," NW] గైకొనుము." (ఇటాలిక్కులు మావి, 2 తిమోతి 1:13) భాషకో పదాల నమూనా ఉంటుంది. అదేవిధంగా, లేఖన సత్యాలను గూర్చిన "స్వచ్ఛమైన భాష" ప్రధానంగా రాజ్యం ద్వారా యెహోవా సర్వాధిపత్య నిరూపణయనే బైబిలు అంశంపై ఆధారపడిన "ఆరోగ్యకరమైన పదాల నమూనా"ను కల్గివుంటుంది.

(జెఫన్యా 3:9, NW) మనం ఈ ఆరోగ్యకరమైన పదాల నమూనాను మనస్సులోనూ హృదయంలోనూ ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

భూమి, మానవులు ఎలా ఉనికిలోనికి వచ్చారో వాళ్లందరికీ తెలుసా? తెలియదు, వారికి తెలియదు. యావత్ మానవజాతీ నిజమైన దేవున్ని ఆయన కుమారున్ని ఎరుగునా? దైవ సర్వాధిపత్యం, మానవ యథార్థతలను గురించి సాతాను లేవనెత్తిన వివాదాంశాల్ని ప్రతి ఒక్కరూ ఎరుగుదురా? ఎరగరనేదే మరలా జవాబు. మనం ఎందుకు వృద్ధులమై మరణిస్తున్నామో సామాన్య ప్రజలు ఎరుగుదురా? ఎరుగరని మరోసారి మనం చెప్తాం. దేవుని రాజ్యం ఇప్పుడు పరిపాలిస్తుందని, మనం అంత్యదినాల్లో జీవిస్తున్నామని భూనివాసులు అందరూ గుర్తెరుగుదురా? దుష్ట ఆత్మ శక్తులను గూర్చి వారు ఎరుగుదురా? ఓ సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని ఎలా కల్గివుండాలో అనే దానిని గురించి విశ్వసనీయమైన జ్ఞానాన్ని మానవులు అందరూ కల్గివున్నారా? పరదైసునందలి ఆనందభరితమైన జీవితమే విధేయులైన మానవజాతి కొరకైన మన సృష్టికర్త యొక్క సంకల్పం అని ప్రజలు ఎరుగుదురా? ఈ ప్రశ్నలకు కూడా ఎరుగరనేదే జవాబు. కాబట్టి, మానవజాతికి దేవుని గూర్చిన జ్ఞానం అవసరమనేది స్పష్టం.

తన భూ జీవితంలోని చివరి రాత్రి యేసు చేసిన ప్రార్థనలో తాను చెప్పిన దానిని బట్టి కూడా మానవజాతికి జ్ఞానం అవసరం.